నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

బుధవారం అక్టోబర్ 30, 2024

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో మండలంలోని 11 గ్రామాలకు చెందిన 55 స్వయం సహాయ గ్రూపులకు రూ.5.5కోట్ల విలువజేయనున్న లింకేజీ రుణాలను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని వాటిని కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా పరిపుష్టితను సాధించాలన్నారు. ఇంటి పరిసరాలలో కూరగాయలను సాగు, కోళ్లు, మేకలు పెంపకం, పాల ఉత్పత్తులు తయారి వంటి పనులు చేసినట్లయితే ఆర్థికంగా బలోపేతులు కావచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, బ్యాంకు అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్

నవతెలంగాణ-నర్సంపేట

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్ ఎన్నికైయ్యారు. సీపీఐ(ఎం) పట్టణ 8వ మహాసభలు ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ మహాసభలో ప్రతినిధులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శితో పాటు కమిటీ సభ్యులుగా గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి ఎన్నికైయినట్లు ప్రకటించారు.



ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేపడుతామని, ఇందుకోసం సమిష్టిగా పని చేస్తామన్నారు. కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు.

నర్సంపేట ఆర్డీవోగా ఉమారాణి

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట ఆర్డీవోగా పీ.ఉమారాణి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా డిప్యూటీ కలెక్టర్‌లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ల బదిలీలు కాగా సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌లో విధుల నిర్వహిస్తున్న ఉమారాణి నర్సంపేట ఆర్డీవోగా బదిలీపై వచ్చారు. ఉమారాణి 2016లో నర్సంపేట తహసిల్దార్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన కొన్నాళ్లకు ఆర్డీవోగా పదోన్నతి చెందారు.



మంగళవారం ఆర్డీవో ఉమారాణికి డివిజన్‌లోని వివిధ మండలాల తహసిల్దార్‌లు, డీఏవో, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఆర్డీవో ఉమారాణి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

మెడికల్ షాపుల్లో తనిఖీ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని మెడికల్ షాపుల్లో మంగళవారం ఔషధ నియంత్రణ అధికారి ఎం అరవింద్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాపు యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అర్హత కలిగిన వైద్యులు రాసిన చీటికి మాత్రమే మందులను ఇవ్వాలని, మందులు కొనుగోలు చేసిన వారికి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీలో హనుమకొండ, భూపాలపల్లి, జనగామ జిల్లాల ఔషధ నియంత్రణ అధికారులు కిరణ్ కుమార్, బాలకృష్ణ, పావని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిజమే ప్రత్యామ్నాయం

నవతెలంగాణ- నెక్కొండ

పెట్టుబడి విధానాన్ని అడ్డుకట్ట వేసేందుకు సోషలిజమే ప్రత్యామ్నాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు. మండలంలోని నాగారం, చిన్నకోర్పోల్ గ్రామాల్లో ఉండ్రాతి రాజు, బొడ్డుపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ గ్రామ మహాసభలకు సమ్మయ్య హాజరై మాట్లాడారు.



అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా చట్టాలు చేస్తూ ఉద్యోగ, కార్మిక ప్రజలకు వ్యతిరేక చట్టాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ సంస్థలను ప్రవేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని, మహిళలందరికీ నెలకు రూ. 2500, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామ కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

నాగారం, చిన్నకోర్పోల్ గ్రామాల సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా లింగాల మల్లయ్య, బొడ్డు రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి వెంకన్న, ఉండ్రాతి రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిని తొలగించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొర్రి కుమారస్వామి కార్యకర్తలకు పార్టీ విషయాల్లో ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, అతన్ని పార్టీ అధ్యక్ష పదవి నుండి తొలగించాలని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.



వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సీసీ రోడ్డు ఇస్తే ప్రోత్సహించాల్సిందిపోయి ఓర్వలేక నష్టపరుస్తూ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకమైన పనులు చేస్తున్నాడని ఆమె ఆరోపించారు. ఇది గమనించిన నాయకులంతా కలిసి పార్టీకి నష్టం వాటిల్లుతుందని గ్రామ సీనియర్ నాయకులంతా ఏకమై తొర్రి కుమారస్వామిని తొలగించి నూతన గ్రామ కమిటీని ఏర్పాటు జాటోతు శ్రీనివాస్ నాయక్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసాని బిక్షపతి ,గడ్డం శేకరయ్య, మాసాని యాకుబ్,,ఉడుతల కష్ణ, మాసానిమదార్,మాసాని సుధాకర్, మాసాని శ్రీనివాస్, గడ్డం ఒగ్గుల, వీరస్వామి, భూపెల్లి వీరస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యం ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కరిమిళ్ల దుర్గారావు, జుట్టు కొండ కోటి, నాగన్న, భైరి వెంకన్న, దాడి సదానందం, రాజన్న, సత్తయ్య, ఎర్రం రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన 'శ్రీజ'

నవతెలంగాణ-చెన్నారావుపేట

అండర్-14 ఖోఖో బాలబాలికల పోటీల్లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని గునిగంటి శ్రీజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వ్యాయామ ఉపాధ్యా యురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు జయ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు వచ్చే నెల 2,3,4 తేదీల్లో కామారెడ్డి జిల్లాలో జరుగుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తుందన్నారు. ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి,హంస రామకష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర లు అభినందించారు.



ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పసుల కోటయ్య అధ్యక్షతన ఆ పార్టీ వెంకటాపూర్ మండల ప్రథమ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రజా సమస్యలు విస్మరిస్తుందని విమర్శించారు. మండలంలో రెవెన్యూ భూముల సమస్య తీవ్రంగా ఉందని, కాస్తూ కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసీల గూడాలకు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పించాన్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



రత్నం రాజేందర్, బి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి గఫూర్,ప్రవీణ్, మండల నాయకులు అల్వాల ఐలయ్య, బ్రహ్మాచారి, సాంబయ్య, రెడ్డి రామస్వామి, రెడ్డి సంపత్, స్వామి, మడకం నరేష్, రాజమొగిలి, రాములు, నాగరాజు, రాజయ్య ఉంగయ్య, లోకేష్, ఓదెలు పాల్గొన్నారు.

క్యూబాపై అమెరికా నిర్బంధ ఆంక్షలు ఎత్తేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్యూబాపై అమెరికా అనేక ఏండ్లుగా విధిస్తున్న ఆర్థిక ఆంక్షలు తక్షణమే ఎత్తేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. క్యూబాపై అమెరికా ఆంక్షలు నిరసిస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వరంగల్ బట్టల బజార్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు ప్లే కార్డులు పట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన నిర్బంధాన్ని ఆంక్షలను ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పోరాటాలకు సీఐటీయూ తరఫున సంఘీభావం ప్రకటించారు. క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలు వ్యక్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని రామస్వామి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్,



ఉపేందర్, అప్పాజీ వాణి,. మీర్ షాజియా, మాదాసు దివ్య, ఎండీ ఇస్మాయిల్, ఎండీ జుబేదా, సూరయ్య, రాఘవరెడ్డి, యాకూబ్‌పాషా, ఇదగాని లక్ష్మి, ఎండీ జహీదా, సదానందం, మురళి, మద్దూరు విజయ, మల్లేశం, రాజ్‌కుమార్, ఎస్కే మహబూబ్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడి

నవతెలంగాణ- ఏటూరు నాగారం ఐటీడీఏ

ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో అరకోర వసతులతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ ములుగు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ఐటిడిఏను ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రవి డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజలు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో 400మంది విద్యార్థులు ఉండగా అందరికీ కలిపి కేవలం నాలుగు స్నానపు గదులు మాత్రమే ఉన్నాయన్నారు. దీంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నట్లు తెలిసిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్యాన్లు, పాఠ్యపుస్తకాలు, పూర్తి స్థాయిలో లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో స్కాలర్షిప్, ఫీజు రీయిర్స్మెంట్ రాక పేద



మధ్యతరగతి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు..ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏపీఓ చిత్రమిశ్రకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ముక్కెర ధనుష్, మండల కార్యదర్శి బట్ట స్వామి, విల్సన్, ప్రేమ్ కుమార్, రాజు, సాంసంగ్ విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన "దోమలు బాబోయ్ దోమలు" అనే వార్త మంగళవారం ప్రచురితమైంది. ఈ వార్తకు ఎంపీడీవో శ్రీవాణి, ఎంపిఓ శ్రీధర్ రాజు స్పందించి గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ పంచాయితీ సిబ్బందితో మండలంలోని ఖాదర్‌పేట, కోనాపురం, తిమ్మరాయన్ పహాడ్, బొజెర్వు ఎల్లయగూడం, ధర్మతండ, పత్తినాయక్ తండ, శంకరంతండ గ్రామాలలో దోమల మందును పిచికారి చేసి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. దీంతో గ్రామాలలోని ప్రజలు నవతెలంగాణ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.








బెట్టింగ్ యాప్‌లతో నష్టపోయి..దొంగగా మారి

చోరీలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బెట్టింగ్ యాప్‌ల వల్ల నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడుతున్న దొంగను సిసిఎస్, కెయుసి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ నిందితుడి నుండి రూ.28.50 లక్షల విలువైన 334 గ్రాముల బంగారం, ఒక కిలో 640 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.13 వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం, ఒక సెల్‌ఫోన్, చోరీలకు ఉపయోగించిన సాధనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా రాయపర్తికి చెందిన కొండపల్లి ధర్మరాజు హన్మకొండ, సుబేదారి, పోస్టల్ కాలనీలో నివాసముండి, డిగ్రీ పూర్తి చేశాక రాయపర్తి మండలకేంద్రంలో బిర్యానీ సెంటర్ నిర్వహించి నష్టపోయినట్లు తెలిపారు. అనంతరం హన్మకొండ పోస్టల్ కాలనీలో విద్యార్థినని చెప్పి కిరాయి వుంటూ నష్టపోయిన డబ్బును తిరిగి పొందేందుకు నిందితుడు వివిధ మార్గాల్లో వ్యక్తిగత రుణాలు తీసుకొని ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడం ద్వారా నిందితుడు తీవ్రంగా నష్టపోయి, తీసుకున్న రుణాలకు వాయిదాలు చెల్లించలేక పూర్తిగా అప్పులపాలయ్యాడన్నారు. దీంతో తీసుకున్న అప్పులను తీర్చడానికి సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. ఇందుకు సాధనాలను సైతం సమకూర్చుకున్నట్లు చెప్పారు. తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పగటి వేళలో తాళం వేసి వున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో నిందితుడు తాళం వేసి వున్న ఇండ్లలో చోరీలకు పాల్పడేవాడన్నారు. ఈవిధంగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 17చోరీలకు పాల్పడ్డాడన్నారు. కెయు పోలీసు స్టేషన్ పరిధిలో 8, హన్మకొండ, హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌ల పరిధిలో 2చొప్పున, సుబేదారి, సంగెం, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, దేవరుప్పుల పోలీసుస్టేషన్‌ల పరిధిలో ఒకటి చొప్పున చోరీలకు పాల్పడ్డాడన్నారు. ఈ చోరీలపై అప్రమత్తమైన



పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిపై నిఘా పెట్టి గుర్తించడం జరిగిందని వివరించారు. నిందితుడు మంగళవారం తాను చోరీ చేసిన సొత్తును అమ్మడానికి వాహనంపై కెయుసి వైపు వస్తున్నట్లు పక్కా సమాచారంతో సిసిఎస్, కెయుసి పోలీసులు సంయుక్తంగా కెయు క్రాస్ రోడ్డులో వాహన తనిఖీల్లో నిందితుడు పోలీసులకు పట్టుపడ్డాడన్నారు. విచారణలో నిందితుడు చోరీలకు పాల్పడిన విషయం అంగీకరించడంతో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొని, సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, క్రైమ్ ఎసిపి భోజరాజు, హన్మకొండ ఎసిపి దేవేందర్‌రెడ్డి, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్లు బాలాజీ వరప్రసాద్, రఘు, శివకుమార్, కెయుసి ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఎఎఓ సల్మాన్ పాషా, సిసిఎస్ ఎస్సై శివకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు నజీం అహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, మధుకర్, రాములు, వెంకన్న, కెయుసి, క్రైమ్ టీలను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

పశు గణనకు ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో అత్యంత కచ్చితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పశు గణన వాల్‌పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్‌జీ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె. కొమురయ్యతో కలిసి ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు నెలల పాటు (29 ఫిబ్రవరి 2025 వరకు) 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకోసం.జిల్లాలో 28మంది పశుగణనకర్తలు, 9మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు.పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని, ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ బీ.నవత, పశు వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

పస్రా ఎస్సై కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని పసర ఎస్ఐ కమలాకర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో వాహనదారులకు బ్రీతింగ్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు ఎస్ఐ కమలాకర్ కౌన్సిలింగ్ ఇచ్చారు.



మద్యం సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా, హెల్మెట్ లేకుండా ప్రయాణించినా, సరైన పత్రాలు లేకున్నా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ డి గిరిబాబును తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ తమ విధులు తమ నిర్వహించాలన్నారు. రెవెన్యూ భౌగోళిక పరిస్థితులు ప్రజల సమస్యలు తదిత అంశాలపై కూడ చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ముజాఫర్ హుస్సేన్, ఇర్ప అశ్విని సూర్యనారాయణ, మంకిడి నర్సింహ స్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, జగన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, యువజన నాయకులు మరి నరేష్, చిరంజీవి, బండారి చంద్రయ్య నరేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ పాత్ర మరువలేనిది

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్

నవతెలంగాణ-మంగపేట

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో యూత్ కాంగ్రెస్ పాత్ర మరువలేనిదని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్



ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్సార్‌ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ములుగు నియోజకవర్గంలో సీతక్క గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి సీతక్క అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు సుమన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేవంత్ యాదవ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యానయ్య జిల్లా కోశాధికారి అన్వేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బడిశా ఆదినారాయణ, ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, చెట్టుపల్లి ముకుందాం, గౌరవ అధ్యక్షులు భానుచ్చందర్, అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీటీలకు ఓటు హక్కు కల్పించాలి

నవతెలంగాణ-ములుగు

రానున్న నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరుతూ మంగళవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో ములుగు మండల రెవెన్యూ అధికారి విజయ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. అన్ని అర్హతలు ఉండి కూడా ఉపాధ్యాయులకు ఓటు లేకపోవడం బాధాకరమని, వారికి కూడా ఓటు హక్కు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు ఎండీ హమీద్, ప్రధాన కార్యదర్శి డి రామ్మూర్తి, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.



ముదిరాజ్ నాయకుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ నగరంలోని ఇండస్ట్రియల్ ప్రాంతం ములుగు రోడ్డు వద్ద తవ్వకాల్లో వెలిసిన పెద్దమ్మతల్లి విగ్రహానికి మంగళవారం ముదిరాజ్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ , పులి రజినీకాంత్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు చోపరి సోమయ్య, కోరబోయిన రవి, భయ్యా శోభన్, పులి మధుసూదన్, రాజేష్, వేణు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నంపై ఆరోపణలు తగవు


నవతెలంగాణ-భీమదేవరపల్లి

మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూరులో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 10సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి హుస్నాబాద్ నియోజకవర్గంలో సరైన అభివృద్ధి పనులు చేయకుండా పనులు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించడం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అవివేకానికి నిదర్శనం అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర ఆయనకే చెందుతుందన్నారు. శాసనసభలో హుస్నాబాద్ అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు మంత్రి పొన్నం ప్రభాకర్ అధిక నిధులు తీసుకువచ్చి పూర్తి చేస్తున్నారనే విషయం ప్రజలకు తెలుసునని అన్నారు.హుస్నాబాద్ లోనే స్థానికంగా ఉంటూ ప్రజల బాగోగులు చూస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, గజ్జల సురేష్, గుడికందుల రాజు మాడుగుల వీరస్వామి, పోచంపల్లి రాజిరెడ్డి, మీస మహేష్, దస్తరి కిషోర్ ప్రవీణ్ హరికృష్ణ, సంపత్ కుమార్, ప్రకాష్, సదానందం, నాగరాజు, పవన్ రవీందర్, రమేష్, ఫరీద్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పెంచాల ఆగయ్య ఇటీవల జనగామ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కడివెండి వీరన్న గుండెపోటుతో మరణించగా ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కోగీల రవికిరణ్ కాలికి శస్త్ర చికిత్స కాగా మాజీ ఎమ్మెల్యే సందర్శించి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, నాయకులు దాసి శ్రావణ్ కుమార్, మారపల్లి మోహన్, కరణ్ బాబు, పాపారావు పాల్గొన్నారు.



'కాలుష్య రహిత పర్యావరణం కోసం పాటుపడదాం'

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాలుష్య రహిత పర్యావరణం కోసం పాటు పడ దామని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రి న్సిపాల్ శాంతారాం కర్ణ అన్నారు. మంగళవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో సుజాత స్కూల్ లో పర్యావరణ మిత్ర ఎన్జీసీ యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రమాదకరమైన రసాయనాలు కలిపిన బాణసంచా కాల్చడం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని అన్నారు. అనంతరం హరిత దీపావళి వేడుకలు నిర్వహించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, రాధా కుమారి అరుణ, సిహెచ్ సంధ్య,జీ సంధ్య, సుచిత్ర, ప్రవళిక, సరిత సుధారాణి, భవాని, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ఐనవోలు

మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన గబ్బెట మొండయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితో పాటు మాజీ సర్పంచ్‌లు గబ్బెట రాజయ్య, గండి రమేష్, సిలువేరు కుమార స్వామి హరిబాబు, కరిమిళ్ల సంపత్‌రావు, గోపి, ఎల్లయ్య, రాజు, చేరాలు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ కమిషనర్ పర్యటనలో బీసీలంతా పాల్గొనాలి : బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-నయింనగర్

వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, హన్మకొండ కలెక్టరేట్ భవనంలో నవంబర్ 2న జరిగే బీసీ కమి షనర్ పర్యటనను వరంగల్ ఉమ్మడి జిల్లాలోని బీసీ లంతా పాల్గొని అభిప్రాయాలను కమిషనర్‌కు తెల పాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపుని చ్చారు. క్షేత్రస్థాయిలో బీసీల విద్యా, ఉద్యోగ, రాజ కీయ, సామాజిక స్థితిగతులను రాజకీయ పార్టీలక తీతంగా వివిధ బీసీ కులలు, బీసీ సంఘాలు బీసీ డిమాండ్లను వినతి పత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ కమిషన్ చేసే పర్యటన అత్యంత కీలకమైనందున ఈ పర్యటనలో బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, బీసీ విద్యార్థులు, బీసీ యువత, బీసీ మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని, పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలకు 'విలియంకేరీ'

నవతెలంగాణ- హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 పవర్ లిఫ్టింగ్ పోటీలలో విలియం కేరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. పవర్ లిఫ్టింగ్ పోటీలు బాలికల విభాగం(70కేజీలు)లో కె సమ్మక్క, బాలుర విభాగంలో (65 కేజీలు) ఎస్.వరుణ్, 60 కేజీ ల విభాగంలో జీ సామ్యుల్ అత్యుత్తమ ప్రతిభ కన బర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. మంగళవారం సదరు విద్యార్థులను, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పోతుల ప్రవీణ్‌కుమార్‌ను పాఠశాల ఇన్‌చార్జి కె.విద్యాకర్ అభినందించారు. క్రీడల వల్ల మానసనిక ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని, ముందు భవిష్యత్‌లో అత్యున్నత స్థాయిలో ప్రతిభకనపర్చాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.ఎం.ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.దేవయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలి : ఎంపీ కావ్య

విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్‌లను అందజేత

నవతెలంగాణ-ధర్మసాగర్







క్రీడలు జాతీయ సమైక్యత భావాన్ని పెంచుతాయని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ధర్మసాగర్ మండలం, కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ మీట్ - 2024 ముగింపు వేడుకల్లో ఎంఎ కావ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానాలను చేపడుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేకత చొరవత స్టేషన్ ఘనపూర్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను త్వరలో నిర్మించుకోబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.క్రీడలతో శారీరక దారుఢ్యం, జ్ఞానం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుని ముందుకువెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది అవుతుందని సూచించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సమాజ నిర్మాణంలో భాగమైన విద్యార్థులు ఇప్పటి నుండే మహిళల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని అన్నారు. అనంతరం క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్‌లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఆర్‌సిఓ రాజ్‌కుమార్, మనోహర్‌రెడ్డి, ఇతర కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు యువతరం పోరాడాలి

రాజ్యాంగాన్ని మార్చే మోడీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి
కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-నయింనగర్



దేశంలో నేడు బీజేపీ ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుంబిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా రామ్‌నగర్‌లోని సుందరయ్య భవన్‌లో మంగళవారం ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో స్కైలాబ్ బాబు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ప్రాచీన మనువాద సంస్క తి సైద్ధాంతిక భూమిక కలిగిన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బీజేపీ ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు.

నూతన జాతీయ విద్యా వి ధానాన్ని బీజేపీ తీసుకొస్తూ అట్టడుగు వర్గాల హ క్కులను కాలరాస్తుందని అన్నారు. ప్రశ్నించిన మేధావులైన దబెల్కర్, ఫన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ వంటి మేధావులను 10 ఏళ్ల కాలంలో సంఘ్ పరివార శక్తులు పొట్టన పెట్టుకున్నాయని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం పబ్బం గడుపుకుంటున్నాయని తెలిపారు. తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్ప డుతు న్నాయని విమర్శించారు..రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం,ఫెడరలిజం, సామాజిక న్యాయం, లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలని సూచించారు. చరిత్ర పాఠ్యాంశాలలో భగత్‌సింగ్, అంబేద్కర్ వంటి మహనీయుల చరిత్రలను తొలగిస్తుందన్నారు. ప్రస్తుతం దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ ఔన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారుజ ఈ సమావేశంలో కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ముదుసు నారాయణ, గడ్డం అశోక్, గబ్బెట రామ్‌కుమార్, నతదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్స్ సేవలు ప్రారంభం

పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డేను పురస్కరించుకొని హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్‌లో వెంటిలేటర్‌తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐసి యు అంబులెన్స్ సేవలను వరంగల్ పశ్చిమ ని యోజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ అత్యాధునిక సాంకేతికతో బ్రెయిన్ స్ట్రోక్ ఐసియు అంబులెన్స్ సేవలు అందించడం అభినందనీయమని కొనియా డారు. పక్షవాతం(బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషికి తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి అని పేర్కొన్నారు. ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగుడిగా మార్చటమే కాకుండా కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. మద్యం తాగడం, పొగ తాగడం వంటి చెడు అలవాట్ల మూలంగా దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యలు ఉత్పన్నమై పక్షవాతానికి దారి తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, పల్లకొండ సతీష్, మెడకవర్ వైద్యులు డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ సంజయ్, డాక్టర్ తెలుగు రామకృష్ణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ లక్ష్మి దీపక్, డాక్టర్ నవీశ్వర్, డాక్టర్ నమ్రతా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మామిడాల ఇస్తారికి కేయూ వీసీ అభినందనలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ (జంతుశాస్త్ర విభాగం) డాక్టర్ మామిడాల ఇస్తారికి భారత ప్రభుత్వం, పేటెంట్ కార్యాలయం "ప్రతి అను లేఖనాన్ని నిరోదించడంలో ఎక్లిప్టా ఆల్బా మొక్కల పాత్ర పై పేటెంట్‌ను జారీ చేసింది. మంగళవారం కేయూ వీసీ ప్రతాప్ రెడ్డి తన చాంబర్‌లో పేటెంట్ సర్టిఫికేట్ అందచేస్తూ అభినందించారు. అకాడెమిక్ పరంగా పని చేసే వారికి ఇప్పుడూ యూనివర్సిటీ ప్రోత్సాహం ఇస్తుందని, ప్రతి ఒక్క ఫ్యాకల్టీ మంచి మంచి పరిశోధనలు చేయాలని వీసీ అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డితోపాటు, ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి, ప్రొఫెసర్ నరసింహ చారి, జువా లజీ విభాగ ఆచార్యులు ఇస్తారిని అభినందించారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను

పకడ్బందీగా నిర్వాహించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లాలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సర్వే మార్గదర్శకాలపై వివిధ శాఖల అధికారులు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీఎస్‌వోలతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొని మాట్లాడుతూ సర్వే కోసం మండలానికి ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లాస్థాయి అధికారులతోపాటు ఎంపీడీవో, ఇతర అధికారుల పర్యవేక్షణలో ఎన్యుమరేటర్ల ద్వారా సర్వే జరుగు తుందన్నారు. ప్రతి గ్రామం, వార్డులలో ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం సర్వే జరుగుతుందన్నారు. బుధవారం మండల స్థాయిలో సర్వేకు సంబంధించి వివిధ అంశాలను తెలియజేసేందుకు ఎన్యుమా రేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే మార్గదర్శకాల పై శిక్షణ పొందిన అధికారులతో పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమంలో అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో విద్యాలత, పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయ ణరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ నర సింహ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ యూత్ నాయకుల రక్తదానం

నవతెలంగాణ - శాయంపేట

కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు ఆధ్వర్యంలో 18 మంది యూత్ సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పరకాల సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్స్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులకు రక్తదానంపై మోటివేషన్ చేయడంతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాధు నాగరాజ్‌తో సహా మరో 17మంది యువకులు రక్తదానం చేశారు. వీరికి పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలిపారు. రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

గుట్కా పట్టివేత : ఎస్సై సురేష్

నవతెలంగాణ-వేలేరు

వేలేరు గ్రామంలో పోలీసులు మంగళవారం పెట్రోలింగ్ చేపట్టారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్ముతున్నారన్న పక్కా సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. ఎండి అజమద్ పాషా , కండకట్ల మణెమ్మ వద్ద రూ. 1690 విలువైన గుట్కా లభించగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఏ సురేష్ తెలిపారు.

యువతి అదృశ్యం : ఎస్సై పరమేశ్వర్

నవతెలంగాణ - ఆత్మకూరు

మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన పెంతాల ఆకాంక్ష (17) మంగళవారం ఇంటి నుండి అదే గ్రామంలోని మహిళ టైలర్ షాపు వేళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళింది. కానీ, చాలా సమయం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి టైలర్ షాప్, ఊరిలో ఇరుగు పొరుగు ఇండ్లలో వెతికినా అమ్మాయి ఆచూకీ కనిపించలేదు. ఓ వ్యక్తి బండి పై వెళ్తూ కనిపించినట్లు తెలిసింది. అక్కంపేట గ్రామానికి చెందిన గోనే శివపై తమకు అనుమానం ఉందని, అమ్మాయి తండ్రి పెంతల విజేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

మైలారంలో కరిముల్లా సాబ్ దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని మైలారం గ్రామ శివారులోని కరిముల్లా సాబ్ దర్గా ఉత్సవాలు సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. మైలారం గ్రామంలోని మహమ్మద్ అక్బర్ పాషా ఇంటి నుండి జెండా, సందల్ ను డిజె సౌండ్స్ నడుమ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తూ దర్గా వద్దకు తీసుకెళ్లారు. శాయంపేట, పెద్దకోడెపాక, పత్తిపాక, పరకాల కు చెందిన మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైలారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో దర్గా వద్దకు వచ్చి ప్రార్థనలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 886 OF 2022

Between:
Ambati Rajkumar ...Plaintiff
And
1. Mohammed Munawar Pasha
2. Mohammed Zahad
...Defendants

NOTICE

To
D1 - Mohammed Munawar Pasha, S/o. Mohd. Jani, Aged 34 years, Occu: Business, R/o. H.No.7-4-41, Machili Bazar, Hanmakonda, Warangal Urban District
D2 - Mohammed Zahad, S/o. Masiuddin, aged 38 years, Occu: Men's Foot Wear, Old GR Talkies, Hanmakonda, R/o. H.No. Subedari, Hanamkonda, Warangal Urban District.

Whereas the above named Plaintiff filed the above suit for recovery of money against you and another and the above suit is posted on 22-11-2024 for your appearance. You are therefore informed to appear before the above named court on the date of hearing on 22-11-2024 at 10.30 a.m. in person or through counsel, else the matter will be decided exparte.

// By order of the Court //
K. RAMESH BABU
Advocate
Kumarpally,
Hanumakonda Dist.
Dt:29-10-2024 Cell No.9849149517

IN THE COURT OF THE DISTRICT JUDGE AT HANAMKONDA
O.P. NO. 10 OF 2024

Between:
The matter of appointment of Guardian for
1. KEERTHI NEERAJ,
2. KEERTHI SHIVA, rep by their natural mother and guardian KEERTHI JYOTHI, W/o. Late K. Venu, Occu : Employee, R/o. H.No. 3-14-674, Hanumannagar, Pegadapelly Cross, Hanamkonda. ...Petitioners
And
1. The District Collector, Subedari, Hanakonda
2. whomsoever it may concern
...Respondents

NOTICE

To whomsoever it may concern
Please take notice that the above named petitioner's filed the above Petition for to grant permission to the petitioner being the natural mother and guardian of her minor children to execute the registered ratification deeds along with other legal heirs infavour of Keerthi Srinivas, Keerthi Raghu, Keerthi Ravi, Keerthi Srinu and Keerthi Venu who got the part of the properties by virtue of register gift deeds in the above suit to flow the clear title is posted on 05-11-2024 for objections if any. If anybody is having objections regarding the aforesaid petitioners they may appear before the Honorable Court at 10:30 AM, on 05-11-2024 either personally or through Advocate failing which the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
CHAKILAM UPENDER
H.No: 8-7-106,
Opp:Govindarajula Gutta,
Girmajipet, Warangal
Cell: 9848072264

రాష్ట్రస్థాయికి టేకుమట్ల విద్యార్థులు



నవతెలంగాణ-టేకుమట్ల

ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్-19 సైక్లింగ్ పోటీలు వరంగల్‌లో మంగళవారం నిర్వహించడం జరిగింది. టేకుమట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. నలుగురు విద్యార్థులు కందికట్ల వైష్ణవి, వి హాసిని ఏ చరిష్మా, ఈ అంజలి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి చిదిరాల సుధాకర్, ఎస్ఏ(ఫిజిక్స్) చాగంటి ఆనంద్, ఉపాధ్యా యులు అభినందించారు.

ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది ఉండాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్రంగా ఇంటింటి సర్వే నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహణలో సూపర్‌వైజర్లు, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దిశానిర్దేశం చేశారు. నవంబర్ మొదటి వారంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్నదని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, శివారు గ్రామాలు ఉంటే ప్రత్యేకంగా నెంబరు కేటాయించాలని తెలిపారు. సర్వేపై ప్రభుత్వం త్వరలోనే ఫారాలను ప్రకటిస్తుందని తెలిపారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 6వ తేదీ నుండి సర్వే మొదలవుతుందని, మండలాల వారిగా ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 2వ తేదీన మండల వారీగా ఎన్యూమరేటర్లుకు శిక్షణ ఏర్పాటు చేయాలని, 3, 4వ తేదీల్లో గ్రామపంచాయతీ, మున్సిపల్ రిజిస్టర్స్ ప్రకారం ఇండ్ల జాభితా తయారు చేయాలని తెలిపారు. నమోదులోజిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఎంపీడీవోలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు రిపోర్టు ఇవ్వాలని సూచించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. సర్వే నిర్వహణ ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, సిపిఓ బాబూ రావు, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఆర్డీవో మంగిలాల్, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



బుగులోని జాతర వేలం ఆదాయం రూ.3,54,500: ఆలయ ఈవో, చైర్మెన్

నవతెలంగాణ-రేగొండ

బుగులోని జాతర వేలం ఆదాయం రూ.3,54,500 వచ్చినట్లు జాతర ఈవో బిళ్ల శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. వచ్చేనెల 14 నుండి 18 వరకు తిరుమలగిరి శివారు గుట్టలో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర వేలం మంగళవారం తిరుమలగిరి గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. లడ్డు పులిహోర గత ఏడాది రూ.1,95000 రాగా ఈ ఏడాది రూ.2,0,3000 హెచ్చు వచ్చిందని తెలపారు. అలాగే కొబ్బరి కాయలు గత సంవత్సరం రూ.1,45,000 రాగా ఈ సంవత్సరం రూ.1,47,000 వచ్చినట్లు తెలిపారు. పుట్నాలు పేలాలు, గత సంవత్సరం రూ.4000 రాగా ఈ ఏడాది రూ.4500 హెచ్చు వచ్చిందని తెలిపారు. ఈ టెండర్ల మొత్తం రూ.3,54,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీను,జాతర డైరెక్టర్లు సుంకు జితేందర్,పూజారి కురుమాచలం వెంకటేశ్వర్లు, కారాట్ల పల్లి రాజేందర్, చింతల బిక్షపతి, కడవెన భాస్కర్, మునిగల పాపారావు, జాతర సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని సర్వాయిపేట, పలిమెల గ్రామాల్లో గుడుంబా స్తావరాలపై అబ్కారీ శాఖ, పలిమెల పోలీసులు మంగళవారం సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య శిరీషరెడ్డి, పలిమెల ఎస్సై తమాషారెడ్డి పలువురి ఇండ్లలో సోదాలు చేశారు. 200 లీటర్ల గుడుంబా పానకాన్ని, 40 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడుంబాకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గుడుంబా తయారు చేసినా, సరఫరా చేసినా, అమ్మినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త వారు, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించొద్దని, కొత్తవారి సమాచారం ఉటే పోలీస్‌లకు అందించాలని సూచించారు. మావోయిస్టులకు సహకరించొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. ఎక్సైజ్ కానిస్టేబుల్స్ వెంకన్న, రమణ, వరుణ్‌రెడ్డి, సివిల్ కానిస్టేబుల్స్ అరుణ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

కాటారం సీఐ నాగార్జునరావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రించవచ్చని కాటారం సీఐ నాగార్జున రావు అన్నారు. మండలంలోని కొయ్యూర్ పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను కొయ్యుర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయులు, కాలనీలు, ప్రధాన రోడ్ల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రమాదాలు, దొంగతనాలు జరిగినప్పుడు కేసులు చేధించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, నాయకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ సహకారం అందించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల్యు కావాలన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన కారు..వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కర్కపల్లి గ్రామంలో టాటా ఏసీ వాహనం నిర్లక్ష్యం మూలంగా అతివేగంగా వచ్చిన కారు టాటా ఏసీ వాహనాన్ని తప్పించబోయి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన సంఘటన మంగళవారం కర్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. టాటా ఏసీ వాహనం శ్యామ్ నగర్ గ్రామం నుండి కర్కపల్లి ప్రధాన రహదారి ఎక్కిస్తుండగా పరకాల నుండి భూపాలపల్లి వైపు వస్తున్న కారు సడన్ గా వచ్చింది. దీంతో కారు డ్రైవర్ టాటా ఏసీ వాహనాన్ని తప్పించబోయి చెట్ల పొదల్లోకి దూసుకెల్లడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో నరేష్ అనే వ్యక్తికి గాయాలు కాగా 108 వాహనంలో భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించినట్టు స్థానికులు తెలిపారు.

గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికే-5 గైర్హాజరు ఉద్యోగులకు మంగళవారం గని కార్యాలయ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సంస్థ సీఅండ్ఎండి ఎన్. బలరాం, ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించినట్టు గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలేఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, గుర్తింపు సంఘ పిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, ప్రాతినిత్య సంఘ పిట్ సెక్రెటరీ శ్రీ చుంచుల గట్టు రాజు, క్లర్క్ రవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్సీ రిజర్వేషన్ జిల్లా కన్వీనర్‌గా సంపత్



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్‌గా మండలంలోని వల్లెకుంట గ్రామానికి చెందిన పంతకాని సంపత్ నియమి తులయ్యారు. కో కన్వీనర్‌గా వావిళ్ల రవి, కమిటీ సభ్యులను నియమిస్తూ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పలేటి లక్ష్మణ్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఈ సందర్భంగా సంపత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అవగాహన కోసమే 'ఓపెన్‌హౌస్'

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్













విద్యార్థులకు పోలీసుల విధుల పట్ల అవగాహన కోసం ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలిస్ కార్యాలయంలో పోలిస్ అమరవీరుల సంస్మరణ(ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా పోలిస్‌శాఖ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, బీడీ టీమ్ పరికరాలు, నూతన చట్టాలపై అవగాహన, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్‌ల వల్ల కలిగే ఉపయోగాలు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. సైబర్ నేరాల బారిన పడితే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. నూతన చట్టాలు, పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్, విహెచ్ఎఫ్ సెట్‌ల గురించి అవగాహన కల్పించడంతో పాటు, బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం, షీ టీమ్స్ పని తీరు, పోలీసు శాఖకు సంబంధించిన యాప్‌ల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు, డయల్ 100 పట్ల అవగాహన కల్పించారు. అదనపు ఎస్పి (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన

గణపురం : గణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరు కాగా ఎస్సై రేఖ అశోక్ ఆయుధాలపై అవగాహన కల్పించారు. ఏకే 47, 303 వివిధ ఆయుధాల చూపిస్తూ ఆయుధాల పనితీరు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం డయల్ 100 గురించి వివరించారు.

అమరవీరులను స్మరించుకుంటూ...

టేకుమట్ల : టేకుమట్ల మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్ వద్ద అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వారికి రికార్డులు, నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పోలిస్ స్టేషన్‌లో ఫంక్షనింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోగికారి ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పలిమెల పోలిస్‌స్టేషన్ పరిధిలో..

మహదేవపూర్ : పోలిస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం పలిమెల మండల కేంద్రం లోని పలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలో పంకెన కేజీబీవీ హాస్టల్ విద్యార్థులు, పంకెన, పలిమెల ప్రాథమిక పాఠశాలలల విద్యార్థులకు ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశారు. పలిమెల ఎస్సై తమాషారెడ్డి పాల్గొని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విధులు, పోలీసుల ఆయుధాలు, తదితరవాటిపై అవగాహన కల్పించారు. కేజీబీవి ఉపాధ్యాయులు సివిల్, టీజీఎస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

పోలిస్‌స్టేషన్ సందర్శన, ఆయుధాల ప్రదర్శన

మహదేవపూర్ : 'పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహదేవపూర్ మండలంలోని ప్రభుత్వమ హై స్కూల్ విద్యార్థులకు మహదేవపూర్ పోలీస్ స్టేషన్ సందర్శనకు అవకాశం కల్పించారు. సీఐ కే రామచంద్రరావు ఆధ్వర్యంలో ఎస్ఐ కే పవన్ కుమార్ పోలీస్ స్టేషన్ ఫంక్షన్స్/విభాగాలు రిసెప్షన్, ఫిర్యాదు స్వీకరణ, ఆన్ లైన్ లో నమోదు, ఎఫ్ఐఆర్ నమోదు, ఫింగర్ ప్రింట్ డివైస్, బ్రీత్ అనలైజర్ పరికరం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తదితదరవాటి గురించి వివరించారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు ఏఆర్ఎస్ఐ సంపత్ ఆయుధాలను ప్రదర్శించి వాటి పనితీరు, ఉపయోగాలను వివరించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సివిల్ టిజిఎస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం పోలిస్‌స్టేషన్‌లో...

కాళేశ్వరం పోలిస్ స్టేషన్‌లో మంగళవారం అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఎస్సై సిహెచ్ చక్రపాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను పోలస్‌స్టేషన్‌కు ఆహ్వానించి పోలిస్ విధులు, వారు ఉపయోగించే ఆయుధాలు, తదితర వాటిపై అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండ పోలీస్ స్టేషన్‌లో...

రేగొండ : అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా మంగళవారం రేగొండ పోలీస్ స్టేషన్ లో పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎసై సందీప్‌కుమార్ పాఠశాల విద్యార్థులకు, చిన్నారులకు ఆయుధాల పై పలు విషయాలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ విధులు, పోలీస్ల బాధ్యతలు, డయల్ 100, ఆయుధాల వాడకం వంటి తదితర అంశాలను వివరించారు. ఆయుధాలు ఏకే-47, గన్, మెటల్ డిటెక్టర్ ఎలా వాడుతారో తెలిపారు. ఎస్సై-2 ఈశ్వరయ్య, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది తాళ్లపల్లి లింగమూర్తి, ప్రవీణ్, శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడి పందేలాడుతున్న 10మంది అరెస్ట్

- **ఎస్సై రేఖ అశోక్**

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం కొత్తపల్లి సమీపంలో కోడిపందేల ఆట ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసి పందెం కోళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రేఖ అశోక్ మంగళవారం తెలిపారు. సోమవారం సాయంత్రం ఎస్ఐ-2 పి లాల్, కానిస్టేబుల్స్ యాకేష్, రంగయ్య, సందీప్, ప్రశాంత్ పెట్రోలింగ్ చేపట్టారు. కొంతమంది కొత్తపల్లిలో ఎస్కె మక్తుమ్ అలీ ఇంటి వద్ద ఖాళీ స్థలంలో కోడి పందేలాట ఆడుతున్నారు. పక్కా సమాచారం తో అక్కడికి పోలీసులు వెల్లి 10మందిని పట్టుకుని అరెస్టు చేశారు. అరెస్ట్ అ యిన వారిలో ఎస్కె షబ్బీర్, ఎస్కె బాబా, ఎస్కె మహబూబ్, ఎస్కె సైదు, ఎస్.కె నన్నే సహేబ్, ఎస్.కె సాదిక్, ఎండీ సలాబత్‌ఖాన్, ఎస్కె బడేసాహేబ్ ఉన్నారని, వారి వద్ద ఉన్న రూ.1000నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



సింగరేణి రీజినల్‌స్థాయి హాకీ పోటీలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి, ఆర్ జి త్రీ ఏరియాల మధ్య రీజినల్ స్థాయి హాకీ పోటీలు నిర్వహించారు. ఏరియా డీజీఎం(సివిల్) రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని అన్నారు. కంపెనీ లెవెల్ లో విజయం సాధించిన జట్టు కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి పతాకాన్ని రెపరెపలాడించాలని ఆకాంక్షించారు. భూపాలపల్లి ఆర్జీ త్రీ జట్ల మధ్య జరిగిన హాకీ పోటీలో ఆర్జీ -3 జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ పర్సనల్ మేనేజర్ మారుతి, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



అంకిత భావంతో పనిచేయాలి : మేనేజర్లు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలోని కేటీకే 8 ఇంక్లైన్ లో పనిచేస్తూ ప్రమోషన్ పొందిన ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని కాలరీస్ మేనేజర్లు భాను ప్రసాద్. రాంబాబు కోరారు. మంగళవారం సింగరేణి 8 ఇంక్లైన్ లో 47 మంది బద్లీ వర్కర్ ఉద్యోగులకు, జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ ఆర్డర్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాలరీస్ మేనేజర్లు భానుప్రసాద్, రాంబాబు మాట్లాడారు. సింగరేని సంస్థలో జనరల్ మజ్దూర్ ఉద్యోగుల ప్రాముఖ్యతను వివరించి, వారి కీలక బాధ్యతలను గుర్తుచేశారు. సింగరేణిలో స్థిరత్వం కొనసాగించేందుకు, ఉత్పత్తి పెంపు ద్వారా సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. ప్రమోషన్ పొందిన కార్మికుల్లో మహిళా కార్మికులు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అధికారులు, పాల్గొన్నారు



ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్‌లో 'ఫ్రూట్స్-డే

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ లో మంగళవారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రీ ప్రైమరీ క్లాస్ ల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల ఫ్రూట్స్‌తో పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. పండ్ల విశిష్టత గురించి రైమ్స్ ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా టీచర్లు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, పండ్లు మాత్రమే తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పబ్బ శివ శంకర్, డైరెక్టర్లు యాదగిరి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.



రాచర్ల శ్రీనివాస్, జ్యోతిల సేవలు మరువలేనివి

- **ప్రధానోపాధ్యాయురాలు బి మౌనిక**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాచర్ల శ్రీనివాస్ జ్యోతిల సేవలు మరువలేనివని ఫకీర్ గడ్డ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి మౌనిక అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణం ఫకీర్‌గడ్డ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బొమ్మ మౌనిక మాట్లాడుతూ.. పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయుడుగా పనిచేసిన శ్రీనివాస్ సేవా కార్యక్రమాలను కొనిడారు. ఉపాధ్యాయురాలు జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీతో కలిసి పాంశాల మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేశారని ఆమె సేవలు కొనియాడారు. రాచర్ల శ్రీనివాస్, జ్యోతి పాఠశాల అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. వారి స్ఫూర్తితో పాఠశాల ప్రగతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ప్రమీల, జ్యోతి, మేఘన, పుష్పలత, రవి, రుక్కమ్మ శాంతమ్మ మున్సిపాలిటీ జవాన్ రాజేందర్ పాల్గొన్నారు.



నవంబర్ 11న సీపీఐ(ఎం) మహాసభను జయప్రదం చేయండి

జోగు ప్రకాష్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి

నవతెలంగాణ-జనగామ

నవంబర్ 11న కామాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సీపీఐ(ఎం) 20వ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్ష వహించగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీన జనగామ పట్టణ సీపీఐ(ఎం) మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమహాసభలో మూడు సంవత్సరాల సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలు రూపొందించుటకు ఈమహాసభ ఉపయోగపడుతుందన్నారు. జనగామ పట్టణ ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించి సభను జయప్రదం చేయాలన్నారు. జనగామ పట్టణంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అన్ని రకాల పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, జనగామ పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మించాలని, దోమలు, చెత్త చెదారం లేని జనగామ సుందరంగా తీర్చిదిద్దాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. రాబోయే రోజుల్లో జనగామ పట్టణ అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకటమల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, శాఖ కార్యదర్శిలు ఎండి గౌసియా, కొలిపాక వెంకటలక్ష్మి బండ రమాదేవి, చింతల శ్రీదేవి, గంపల సురేష్, కచ్చగళ్ళ వెంకటేష్, మాదాసి సుధాకర్, మల్లమ్మ, సమ్మక్క, తిమోతి సంధ్యారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులుగా కరుణాకర్ నియామకం..



నవతెలంగాణ-జఫర్‌గడ్

జఫర్‌గడ్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులుగా మారేపల్లి కరుణాకర్‌ను నియమించినట్లు మంగళవారం క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రకటన విడుదల చేశారు. మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామానికి చెందిన మారేపల్లి కరుణాకర్‌ను మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కష్టపడుతూ పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశాడు. ఈపదవి ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కరుణాకర్ పార్టీ బలోపేతానికి చేస్తున్న సేవను గుర్తించి యూత్ అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలో పార్టీ సత్తా చాటాలని కరుణాకర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ పసునూరి మహేందర్‌రెడ్డి, మాజీ రైతు కో-ఆర్డినేటర్ కడారి శంకర్, అధికార ప్రతినిధి పెంతలరాజ్ కుమార్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి.నజీర్, హిమ్మత్‌నగర్, మాజీ ఎంపీటీసీ సోమయ్య, వేల్పుల యాదగిరి, కుక్కల సారయ్య, నరేష్ గౌడ్, ధనుంజయ్, నాగేష్, ఎండి.బషీర్, రియాజ్, మహేష్, నరేష్, ప్రదీప్, మోయిన్‌పాషా, నాగరాజ్, ఎం.నాగరాజులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు కన్నా పరుశురాములు

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని గాంధీ ఘాట్ వద్ద భారీ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జనగామ జిల్లా అధ్యక్షుడు కన్న పరశురాములు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామలో గాంధీ విగ్రహానికి పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గాంధీ బోధనలకు అనుగుణంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వ్యవస్థాపక చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, మానవాళికి సంబంధించిన ప్రతి సమస్యకూ గాంధీ రచనలలో మనకు పరిష్కారం లభించగలదని, గాంధీ విగ్రహం ఏర్పాటు వల్ల ఆయన బోధించిన సత్యం, అహింసా మార్గం విశ్వ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందగలరని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ భావిస్తున్నట్లు తెలిపారు. శాంతి, అహింస, సత్యాలను ఆయుధంగా వాడి ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి పొంది భారత దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన సారథి గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు శ్రీరాంశ్రీనివాస్, రేణుకుంట క్రిష్ణ, గాదె నర్సింహులు, కాముని శ్రీనివాస్‌బాబు, రంగు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ పక్షాన పోరాట వారధి సీపీఐ(ఎం)ను ఆదరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలకు, కార్మిక వర్గానికి అండగా నిలిచిన సీపీఐ(ఎం) పార్టీని ఆదరించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మంగళవారం పట్టణ మహాసభ మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ అన్నిరంగాల కార్మికవర్గ పార్టీయైన సీపీఐ(ఎం)ను ఆదరించి, ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశస్వాతంత్ర్య పోరాటం, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలు నేటివరకు కార్మిక, కర్షక వర్గ ప్రజలను చైతన్యపరుస్తూ, హక్కుల కోసం పోరాటం చేసే ఏకైక పార్టీ కమ్యునిస్టు పార్టీయేననన్నారు. కేరళ తరహాలో పాలన సాధ్యపడాలంటే కమ్యూనిస్టుల బలోపేతం కావాలని, ఇందుకు ప్రజల మద్దతుతోనే సాధ్యపడుతుందన్నారు. భవిష్యత్తులో పార్టీ సానుభూతిపరులు, మేధావులు, అన్నిరంగాల శ్రామిక వర్గం సీపీఐ(ఎం) మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం సీపీఎం పార్టీ పట్టణ శాఖా కార్యదర్శిగా మాజీ వార్డు సభ్యులు చిలుముల్ల భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మంద మహేందర్, లక్ష్మణ్, అంజయ్య, రాజు, అనిల్, విజయ్, శ్రీనివాస్, సువార్త, పెంటమ్మ బక్కయ్య, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

రా రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-బచ్చన్నపేట



రా రైస్ మిల్లర్లు 14 మంది అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను కలిసి అసోసియేషన్ సభ్యులు మొత్తం ఖరీఫ్ 2023-24 సంబంధించి సంపూర్తిగా బియ్యం సరఫరా చేసినట్లుగా తెలియజేయగా అడిషనల్ కలెక్టర్ వారిని అభినందించారు. ప్రత్యేకంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో కూడా ఇలాగే నిర్ణీత సమయంలో టార్గెట్ పూర్తి చేయాలని, కష్టపడే మీకు అందరికీ జిల్లా తరుపున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈఅసోసియేషన్‌కు సంబంధించి ఖరీఫ్ 2023-24 సీజన్‌కు గానూ 2,48,012 కింటాళ్ళ వరి ధాన్యం కేటాయించగా 1,66,168 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా అవి పూర్తిగా సరఫరా చేసి ఉత్తమ అసోసియేషన్‌గా ప్రశంసలు అందుకున్నారు.

సర్వేలో పూర్తి అవగాహన కలిగి ఉండాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు నమోదులో పొరపాట్లకు తావివ్వరాదని, పటిష్టంగా చేపట్టేందుకు పూర్తి స్థాయిలో శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదుపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా మాస్టర్ ట్రైనర్స్‌తో మండల స్థాయి ట్రైనర్స్‌కి విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన సర్వేపై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సర్వేను చేపట్టే విధానంపైన ఎన్యూమరేటర్‌లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కోడ్‌తో పాటు మండలం, గ్రామపంచాయతీ, హాబిటేషన్ కోడ్‌లను తప్పక నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లలోని అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రాము, ఈడీఎం గౌతమ్, డీసీఈబీ మాస్టర్ ట్రైనర్ రామరాజు, మండల మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-జఫర్ గడ్

సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి విన్నవించారు. మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలల ప్రభుత్వ ఉద్యోగిని విరమణకు హాజరైన ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. విద్యాశా ఖలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు యూడైస్, విద్యాశాఖ అధికారులకు కోరినటువంటి సమాచారాన్ని తగు సమయంలో అందిస్తూ, సమర్థవంతంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న టువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యల మీద మాపోరాటం ఎప్పుడూ ఉంటుందని మీకు సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం అమలు జరిగే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో శివకృష్ణ, బక్కం రాజకుమార్, స్వామి, రమాదేవి, మాధవీలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద స్థలాన్ని కలెక్టర్ సందర్శించాలి



అంచనా వేసి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ

ప్రజా భద్రత పట్ల జిల్లా కలెక్టర్ నిర్లక్ష్య వైఖరి వీడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో ఆహుతైన విజయ, శ్రీలక్ష్మి షాపింగ్ మాల్స్ ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల షాపు పరిసర ప్రాంతాల్ని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలన్నారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులకు వెంటనే ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణ ప్రజా భద్రత పట్ల కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదన్నారు. భారీ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన విజయ, శ్రీలక్ష్మి లక్ష్మీ షాపింగ్ మాల్, ఎస్సార్ బ్రదర్ బట్టల దుకాణం, మోహన్‌రెడ్డి కాంప్లెక్స్‌లో ఉన్న వ్యాపార సముదాయంలో నష్టపోయిన నష్టాన్ని అంతా అంచనావేసి బాధితులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అలాగే ఆకాంప్లెక్స్ లో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరిగితే ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రమాద స్థలంలో ప్రమాదం జరిగినప్పుడు రెవెన్యూ అధికారులు ఘటనా స్థలంలో ఉండి అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుంటూ మంటల నివారణ చర్యలు చేపట్టాల్సి ఉంది కాని రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా ఎవరు ఘటనా స్థలానికి రాకుండా ఉన్నారంటే ప్రజాభద్రతను గాలికి వదిలినట్టేనని విమర్శించారు. మంటలను అదుపు చేయడంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు డీసీ, ఏసీపీ, జనగామ సీఐ జిల్లాలోని ఇతర సీఐలు అక్కడే ఉండి చాకచక్యంగా మంటల విస్తృతి పెరగకుండా ప్రయత్నం చేశారని అభినందించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష సంఘటనా స్థలాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబాల్ని ఆదుకోవడం కోసం ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. జనగామ పట్టణంలో జిల్లాలో ఫైర్ సేఫ్టీపై ప్రత్యేకమైన బృందాన్ని ఏర్పాటు చేసి అన్ని షాపింగ్ మాల్స్ సూపర్ మార్కెట్, పెద్ద బట్టల దుకాణాలను తనిఖీ చేపట్టాలని, అనుమతి లేని వాటిని తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పరిశీలిస్తున్న సీపీఐ(ఎం) నాయకులను ఎస్సార్ బ్రదర్ షాప్ యజమాని శ్రీనివాస్ బోరున విలపిస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు. వారిని ఓదార్చి ఈసంఘటన ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేంద్ర, చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, శ్రీలత, శ్రీకాంత్, గాడి శివ, శ్రావణ్, కనక చారి, సురేష్ నాయక్, సుధాకర్, మీట్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ధ్యానం కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



రైతులు పండించిన ధ్యానం, పత్తిని అమ్ముకునేందుకు వీలుగా ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్, సీసీఐల ద్వారా రైతులకు అందుబాటులో ధ్యానం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు(శివకుమార్) అన్నారు. మండలంలోని జనగామ వ్యవసాయ శాఖ సెర్ప్ (ఐకేపీ) ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలం లోని పటేల్‌గూడెం, నవాబుపేట వడిచెర్ల, కొత్తపల్లి, చీటూరు, నేలపోగుల గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మాణిక్యపురం గ్రామంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు(శివకుమార్) ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు రవాణ ఖర్చులు తగ్గించేందుకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపీ, పీఏసీఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, తహశీల్దార్ రవీందర్, ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం శంకరయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, నాయకులు సదానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీలంమోహన్, శ్రీలతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, నాగారం మాజీ సర్పంచ్ భాస్కర్ , ఎస్సీసెల్ మండల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, రాష్ట్ర నాయకులు పిట్టల రాజు,గుగ్గిళ్ల నర్సయ్య, నవాబుపేట గ్రామశాఖ అధ్యక్షులు రాజు, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఉపేందర్, నెల్లుట్ల గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్, నాగేందర్, సిద్ధూ, యువజన నాయకులు గంగాధర్, ప్రభాకర్, నవీన్, అస్లాం, జాస్లిన్ మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, అనుబంధాల సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా చిలుముల్ల భాస్కర్ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



సీపీఐ(ఎం) స్టేషన్ ఘనపూర్ పట్టణ శాఖ కార్యదర్శిగా చిలుముల్ల భాస్కర్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో సీపీఐ(ఎం) పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానన్నారు

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తొర్రూరు సొసైటీ చైర్మన్ మైసిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి అన్నారు. తొర్రూర్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని శాతాపురం, తిరుమ లగిరి గ్రామాల్లో సొసైటీ చైర్మన్ మైసిరెడ్డి ఐకెపి ఆధ్వర్యంలో కొండాపురం కెలో ఏపీఎం పిట్టల నరేందర్‌లు వేర్వేరుగా ప్రారంభించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధర కల్పించేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తేమశాతం 17 మించరాదని, తాలు లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. నాణ్యత పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బానోతు రామ్‌దన్, శాతాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కొసిరబోయిన కృష్ణమూర్తి, తిరుమలగిరి మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, తొర్రూర్ సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్, అకౌంటెంట్ రాజేందర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్‌నాయక్, శాతాపురం మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, నాయకులు అంజిరెడ్డి, ఏలూరి యాకన్న, బొందుగుల కొండయ్య, ఏఈఓలు దీపక్, మహేష్, కీర్తి, స్నేహతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుని కలిసిన తమ్మడపల్లి గ్రామ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ కొమ్మూరి ప్రతాపరెడ్డిని మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిశారు..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పయ్యావుల రాజు, మూల రాజిరెడ్డి, కంసాని బుచ్చిరెడ్డి, సానిక రాజు, కంసాని మధుసూదన్ రెడ్డి, నూకల అమర్‌నాథ్ గొల్లకొండ రాజయ్య, మేడ్చల్ సత్తయ్య తదితరులు ఉన్నారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్..

తెరుచుకున్న లిఫ్టులు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



దాదాపు రెండు నెలలుగా మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో మూతపడి ఉన్న కలెక్టరేట్‌లోని రెండు లిఫ్టులు ఎట్టకేలకు పని చేస్తున్నాయి. లిఫ్ట్‌లు నిరుపయోగంగా ఉన్న విషయమై 'నవతెలంగాణ' దినపత్రిక పలు మార్లు ప్రత్యేక కథనాలను ప్రచురించింది. దీనికి స్పందించిన కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో లిఫ్టలకు మరమ్మత్తులు జరిగి పనిచేస్తున్నాయి.

అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు

డీసీపీ రాజమహేంద్రనాయక్

విక్రయకేంద్రాలు, గోడౌన్ల తనిఖీ..

నవతెలంగాణ-జనగామ



దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లాలో అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. దీపావళి పండుగను పురస్క రించుకొని జిల్లాలో ఎటువంటి ప్రమాదాలు, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం జనగామ డిసిపి ఆధ్వర్యంలో జిల్లాలోని సీఐలు, ఎస్సైలు ఏసీపీ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే జనగామ పట్టణంలో బాణాసంచా అనుమతి గల తాత్కాలిక విక్రయ కేంద్రాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి వారికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన సూచనలు చేశారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో దీపావళి పండుగను పురస్కరించుకొని జనగామ జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణా దారులు ఎవరూ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదన్నారు. అన్నారు. అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైర్‌సేఫ్టీ, సంబంధిత శాఖల అన్ని రకాల అనుమతులు, వారి సూచనలను పాటించాలన్నారు. ఎవరైనా దుకాణదారులు, గోడౌన్ ఓనర్లు అనుమతి లేని బాణాసంచా నిల్వచేసినా లేదా అనుమతిలేని రిటైల్ దుకాణా దారులకు విక్రయించినా వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామన్నారు. ఈఆకస్మిక తనిఖీల్లో ఏసీపీ విజయ సారథి, జనగామ ఎఫ్‌హెచ్‌ఓ దామోదర్‌రెడ్డి, జనగామ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

22 కిలోల గంజాయి పట్టివేత..

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల పాలకుర్తి జనగామ రహదారిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లే మార్గంలో కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో 20 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఎస్సై దూలం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓయువకుడు ద్విచక్ర వాహనంపై 22 కిలోల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారని సమాచారం. ద్విచక్ర వాహనదారుడిపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు బ్యాగును తనిఖీ చేయగా 22 కిలోల గంజాయి ఉన్నట్లు తెలిసింది. గంజాయిని తరలిస్తున్న వ్యక్తితో పాటు ద్విచక్ర వాహనాన్ని పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం. గంజాయి స్వాధీనం పై పోలీసులను వివరణ కోరగా వివరాలను పోలీసు ఉన్నతాధికారులు వివరిస్తారని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీ

నవతెలంగాణ-లింగాలగణపురం

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీ జరిగిన సంఘటన వనపర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు వనపర్తి గ్రామంలో రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగించినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలపై ఏఈ శంకరయ్య పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గుర్తుతెలియని దొంగల ముఠా ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లకు దొంగతనానికి పాల్పడుతున్నారని ఇలాంటి ముఠాపై చర్యలు తీసుకోవాలన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పాలకుర్తి



టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షునిగా వీరమల్ల బాబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నికలకు టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించడంతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షులుగా ఎస్.పద్మ కూటికంటే శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిగా చిదురాల రమేష్, కోశాధికారిగా తమ్మి మధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులు మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలు క్లియర్ చేయాలని, 317 బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు టి.హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్లుగా తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు. ఈసమావేశంలో డి.రాములు, తోట వెంకట్, పీడీయాదదిరి, అశోక్, నీలకంతం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంజె శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా ఇజ్జగిరి చంద్రశేఖర్ నియామకం

నవతెలంగాణ-బచ్చన్నపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో సోషల్ మీడియా క్షేత్రస్థాయి లో పని చేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్ చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా బచన్నపేట మండలం కో-ఆర్డినేటర్‌గా ఇజ్జగిరి చంద్రశేఖర్‌కు నియామకపత్రం అందించారు. బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి చంద్రశేఖర్‌ను జిల్లా నాయకులు, మండల నాయకులు అధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. అనంతరం డీసీసీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల నిరంతరం ఆక్టివ్‌గా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియ జేయలని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు.





ఎస్సైని కలిసిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి నూతన ప్రెస్‌క్లబ్ మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, గౌరవ అధ్యక్షులు దాసు, పంతం సురేందర్, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి వంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా ఎస్సై పిల్లల రాజును కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉద్యమించాలి

అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్



నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్రంలోనే అర్హులైన జర్నలిస్టులు, నిరుపేద జర్నలిస్టుల పక్షాన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నిలుస్తుందని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనియన్ సభ్యుల నుంచి ఇళ్ల స్థలాల కేటాయింపులకు సంబంధించి నమోదు చేసుకున్న దరఖాస్తులను మరిపెడ, దంతాలపల్లి, నరసింహులపేట, చిన్నగూడూరు మండలాల వారిగా మంగళవారం దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జర్నలిస్టు వెల్ఫేర్ హౌసింగ్ రాష్ట్ర కమిటీ మెంబర్ బండి సంపత్ హాజరై దరఖాస్తు పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మనుకోట జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా రాష్ట్ర అకాడమీ చైర్మన్ పిలుపుమేరకు జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో అర్హులైన జర్నలిస్టులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీలను ప్రకటించుకున్న దంతాలపల్లి, నరసింహుల పేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను శాలువాతో సత్కరించి అభినందించారు. జిల్లాలోని తమకు అనుబంధం గా పని చేస్తున్న ప్రెస్ క్లబ్ లకు యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని, వారికి అండదండలుగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిర రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య, జిల్లా కోశాధికారి బీవీ రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అక్తర్ పాషా, మరిపెడ మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా, మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండీ.రియాజ్ పాషా, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి, యూనియన్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, యూనియన్ కోశాధికారి పి.చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు గాడిపెల్లి శ్రీశైలం, శ్రీరంగం శ్రీనివాస్, పసునూటి వేణు, సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్, జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు, రేఖ అశోక్, సంజీవ, శానాజ్, బోడ శ్రీను, సత్య శ్రీను, సాయి, బోడపట్ల వెంకన్న, బోడపట్ల సతీష్, టి.సురేష్, ఉప్పల రమేష్, షేక్ ఫక్రుద్దీన్, కారంపూడి వెంకటేశ్వర్లు, వెంకన్న, చింత వెంకన్న, దంతాలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళీ, సీనియర్ జర్నలిస్టులు ఈనాడు వెంకన్న, రవి, సీనియర్ కాశయ్య, నరసింహులపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంకన్న, యూనియన్ మాజీ అధ్యక్షుడు రవి, సీనియర్ జర్నలిస్టులు విద్యాసాగర్, శ్రీనివాస్, జర్నలిస్టులు గణేష్, యాకూబ్, యాకన్న, చిన్నగూడూరు సీనియర్ జర్నలిస్టు శ్రీను, విజయ్, ఉపేందర్, శేఖర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దీపావళి కాకర్స్‌లో అవినీతి..!

ఒక్కో షాపుకు రూ.40వేల వసూళ్లు



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్/తొర్రూర్

దీపావళి పండగ అంటే ప్రజల్లో ఒక ఆనందం కాని దీపావళి పండుగలు కాల్చే కాకర్స్ టపాసుల మోత గ్రామాల్లో మోత మోగుతుంది. కాని టపాసులు కొనే వాటి వ్యాపారంలో అవినీతి రూ.వేలకోట్లలో వెలుగొందుతోంది వివరాల్లోకి వెళితే మండలంలోని తొర్రూర్ పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డులోని శక్తి స్థలంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఒక్కో షాప్ కు రూ.40 వేలు వసూలు చేసి ఒక్కరే బాధ్యత తీసుకున్నారు. కానీ పర్మిషన్‌కు తగ్గట్టు ఏర్పాట్లు మాత్రం లేవని స్థానికులు అంటున్నారు. జరుగరాని ప్రమాదం జరిగితే కనీసం నీళ్ల కూడా ఏర్పటు చేయలదని, స్థానికులు చుట్టూ ప్రక్కల ఉన్న వాళ్ళు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ఫైర్ స్టేషన్ కూడా స్థానికంగా లేదని, అది వచ్చే సరికి భారీ ఎత్తున నష్టం జరిగే అవకాశం ఉంది. ఎందుకు అంటే తొర్రూర్ మున్సిపాలిటీలో ఫైర్ స్టేషన్ లేదు వస్తే మరిపెడ లేదా వర్ధన్నపేట మండలాల నుండి రావాలి అన్ని రకాల పర్మిషన్ కోసం పైసలు వసూలు చేసి అరకొర ఏర్పాట్లు చేశారు. వీటి అనుమతుల కోసం గుత్తేదారుగా ఒక్కరే తీసుకొని అధికారులకు మామూళ్ల ముట్ట చెబుతూ ప్రజలకు అధిక ధరలకు టపాసులు అమ్ముతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి దీపావళి పండుగ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-తొర్రూర్

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తొర్రూరు డిపో నందు బుధవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి మంగళవారం తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయా రూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్‌లోని మౌళిక సదుపాయాల గురించి, ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు, సూచనలు ఇచ్చి సహకరించాలని తెలిపారు. ప్రజలు ఫోన్ నెంబర్9959226053కు కాల్ చేసి మాట్లాడవచ్చని సూచించారు.

విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని దామరవంచ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదారాబాద్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ రాయిురి సురేష్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈకార్యక్రమంలో రమేష్ రాథోడ్, రమేష్ పవార్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షురాలు భూక్యా పద్మ భద్రునాయక్‌ల అధ్యక్షన గురుకుల పాఠశాల విద్యార్థుల ఆరోగ్య నిమిత్తమై డార్క్ ఫాంటసీ జ్యూస్‌లు, వన్ లీటర్ గోవా, జామున్ జ్యూస్‌ల 400 మంది విద్యార్థులకు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రాజమౌళి, పాఠశాల ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు రమేష్‌లు పాల్గొన్నారు.

వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సట్ల వెంకట్ నియామకం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన పశు వైద్యాధికారి డాక్టర్ సట్ల వెంకట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆసంఘ రాష్ట్ర బాధ్యులు వెంకట్ నియామకాన్ని ప్రకటించారు. ఆయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పశు వైద్య సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, వరంగల్ జిల్లా పశువైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పశు వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పీఆర్‌సీ అమలు చేసేందుకు, 500 నూతన పశు వైద్యులను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో డాక్టర్ వెంకట్ సఫలీకృతమయ్యారు. ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లా డీఆర్‌డీఏ ఏపీడీగా పనిచేసి తదనంతరం మాతృ సంస్థ అయిన పశుసంవర్ధక శాఖకు వెళ్లారు. ప్రస్తుతం మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ పశువైద్యుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, సంఘ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెల్ల బంగారాన్ని పండిస్తున్న రైతాంగానికి

ప్రభుత్వ మద్దతు ధర ఏమాయే..?





సీసీఐ కొనుగోళ్ల కోసం రైతుల ఎదురుచూపులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని మండలంలోని పత్తి వేసిన రైతులు 5280 మంది 7735 ఎకరాల విస్తీర్ణంలో వేయడం జరిగింది. ఇప్పటివరకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు 18 రోజుల సమయంలో 1750 క్వింటాళ్ల పత్తిని 461 మంది రైతులు అమ్మకం చేశారు. వీరికి రూ.6 వేల నుండి రూ.6900 వరకు ధర మార్కెట్‌లో వేయడం జరిగింది. ఇప్పటివరకు అమ్మిన రైతులు సుమారుగా రూ.1700 నుంచి రూ.700 వరకు మద్దతు ధరకు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తేమశాతం అధికంతో రైతుకు దక్కని ధర మద్దతు ధర రూ.7521 ప్రైవేటు వ్యాపారుల ధర రూ.5500 నుండి రూ.6500 వరకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల నుండి 25 లక్షల టన్నుల పత్తి ఉత్పత్తి అంచనా. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధరలు రోజురోజుకు పడిపోతున్నాయి. మార్కెట్ కు పత్తి వస్తున్నప్పటికీ ప్రభుత్వ కొనుగోళ్లు ఇంకా ప్రారంభించలేదు. దీంతో ప్రైవేటు వ్యాపారులు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఉన్న కాస్తా పత్తి తీసి మార్కెట్‌కు తీసుకువస్తే కనీస ధర పెట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వరి తర్వాత ప్రధానంగా సాగు చేసే పంట పత్తి, ఏడాది జూన్‌లో కురిసిన వర్షాలకు పత్తి పంట వేశారు. ఈనెల మొదటివారం నుంచి పత్తి తీయడం మొదలుపెట్టారు. ఇలా జిల్లా వ్యాప్తంగా మొదటి విడత పత్తి తీయడం పూర్తి చేశారు. విత్తనం వేయడం మొదలుకొని పత్తి తీసే కూలీల వరకు ఖర్చులు అధికమయ్యాయి. వర్షాలు కురుస్తున్నందున కూలీల కొరత ఏర్పడడంతో రూ.250 నుండి రూ.350 వరకు రోజువారి కూలిగా ఇచ్చి పత్తి తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెల్ల బంగారాన్ని పండిస్తున్న రైతాంగానికి ప్రభుత్వం ఆందోళనకు నెట్టేసింది. ఒకవైపు పత్తి పంట చేతికొస్తున్నా ప్రభుత్వ మద్దతు ధర సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై దృష్టి పెట్టకపోవడం ఎందుకు కారణమవుతున్నది. బహిరంగంగా మార్కెట్‌లో పత్తి ధరలు పడిపోవడంతో ప్రభుత్వం పట్టింపులేని తనంతో దళారులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా పరిస్థితి తయారైంది. ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు రైతు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలతో పత్తి పంట దెబ్బతిని ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలతో పత్తి రైతులు కుదేలుమన్నారు. వర్షాలు అధికంగా కురవడంతో రంగు మారిన పత్తిని ప్రభుత్వం కొంటుందా లేదా అనేది అనుమానంగానే ఉంది. మరోవైపు సీసీఐ మాత్రం రంగు మారిన పత్తి కొనేది లేదని తేల్చి చెప్పింది. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందోనని రైతన్నలు ఎదురుచూస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగానే వ్యాపారస్తులు రైతులను దోచుకుంటున్నారు. అదేవిధంగా రైతు మద్దతు ధర లభించాలంటే ఎనిమిది శాతం కంటే తక్కువగా ఉండాలి కాని వర్షాలు కురుస్తున్నందున పత్తి తేమ శాతం ఎక్కువ అవడంతో ప్రైవేటు వ్యాపారస్తులు తమకు ఇష్టం వచ్చినట్లు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం వర్షాలను గుర్తించి చేతికిందిన పత్తిని వర్షంలో తడుస్తుంది కావున తేమ ఎక్కువ ఉన్నందున వ్యాపారులు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ సీసీఐ కొనుగోళ్లను ప్రారంభించి తెల్ల బంగారాన్ని పండిస్తున్న రైతులను ఆదుకోవాలి.

ప్రభుత్వ మద్దతు ధర తెల్ల బంగారానికి కరువు..



మండల కేంద్రంలోని పత్తి రైతులు పరేషాన్ అవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన మద్దతు కరువైందని దిగాలు పడుతున్నారు. గత కొన్ని నెలలుగా పత్తి ఎగుమతులు నిలిచిపోవడంతో పత్తికి అధికంగా రేటు పలకడం లేదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో పత్తికి మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వం మేల్కొని సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి..

మహమ్మద్ బాబు, ల్యాబర్తి

తక్కువ రేటు వస్తుంది..



నాకున్న నాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేశాను. ఈసారి దిగుబడి తగ్గింది. నాలుగు ఎకరాల్లో 15 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది .మార్కెట్‌లో తక్కువ ధర పెడుతున్నారని పత్తిని ఇంట్లోనే భద్రపరిచి డబ్బులు అవసరం ఉన్నంత పత్తిని అమ్మేందుకు ఓ వ్యాపారి వద్దకు వెళ్తే రూ.6220 మాత్రమే ధర వేశారు. ఒకవైపు దిగుబడి మరోవైపు ధర తగ్గడంతో నష్టపోతున్నాం. ఇప్పటికైనా సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించాలి.

భూక్య వెంకన్న మహమూద్‌పట్నం, కేసముద్రం

సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించాలి..



నేను ఆరు ఎకరాల్లో పత్తి వేశాను. నాతోపాటు మా గ్రామంలో రైతులందరూ పత్తి సాగు చేశారు. పత్తి తీస్తున్నా ఇంకా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతుల అవసరాలు గుర్తించి ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర వస్తుంది లేకపోతే తక్కువ దిగుబడి తక్కువ రేటుతో నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

మర్రి జగదీష్‌రావు వెంకటగిరి గ్రామం కేసముద్రం

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



టెండర్లు అయినా పనులు వేగిరం చేయాలి

త్వరలోనే మరిపెడ పీహెచ్‌సీ అప్‌గ్రేడ్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నిర్మాణంలో ఉన్న మోడల్ మార్కెట్, వాటర్ సంపు, ప్రధాన రహదారి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం అధికారులు, నాయకులకు పలు సలహాలు సూచనలు చేశారు. తొలుత మరిపెడ పీహెచ్‌సీ సందర్శించి ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఆస్పత్రికి కావాల్సిన సదుపాయాలు, మందుల గురించి వైద్యాధికారి గుగులోతు రవి నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి నూతనంగా నిర్వహించే అప్‌గ్రేడ్ భవంతి గురించి, నిర్మాణానికి చేపట్టవలసిన పలు సలహాలు సూచనలు వైద్యాధికారికి తెలిపారు. అనంతరం నిర్మాణంలో మోడల్ మార్కెట్ పనులను పరిశీలించారు. అదేవిధంగా అమృతభారత్ కింద నిర్మిస్తున్న వాటర్ సంపును పరిశీలించి పనులు వేగిరం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల లోపే మరిపెడ మున్సిపాలిటీకి రూ.35 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించడమే తన ధ్యేయమని, పదేళ్ల పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విడతల వారిగా అభివద్ధి పనులు కొనసాగిస్తామన్నారు. అధికారులు, స్థానిక నాయకులు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు ముందుకు సాగించాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను సూచించారు. తొలుత ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో పలువురు గ్రామస్తుల నుంచి, సమస్యల పరిష్కారానికి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగాఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, పలు కళాశాలల విద్యార్థులు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి, సీఎంకు నివేదిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, గుగులోతు రవి, గుండగాని వెంకన్న, అఫ్జల్, ద్రస్రానాయక్, యువ నాయకులు విజయ్ నాయక్, నరసింహారెడ్డి, సురేష్ నాయక్, నవీన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-మరిపెడ



పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు వినతి పత్రం అందించారు. మంగళవారం మరిపెడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శాంతి థియేటర్ నుండి కార్గిల్ సెంటర్ వరకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్, పట్ల మధు, కో -కన్వీనర్ గంధసిరి జ్యోతిబసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నటువంటి రూ.8300 కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడం వలన అట్టడుగు పేద వర్గాలైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరమవు తున్నారన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయిం బర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే వందలాది మంది విద్యార్థులతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు, కో-కన్వీనర్ గంధసిరిజ్యోతిబసు, కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్, నాయకులు రమేష్, వంశీ, నరేందర్, స్వప్న, మహిమ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లు ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.6,200 కోట్లు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ అన్నారు. కేసముద్రం ఎమ్మార్వో ఆఫీస్‌లో ఆర్ఐ బాబుకు పీడీఎస్‌యూ ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మూడు వాయిదాల డీఏలు ప్రకటించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోతు హరినాయక్


నవతెలంగాణ-మహబూబాబాద్



కేబినెట్ నిర్ణయాల పట్ల ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి ఉందని మూడు వాయిదాల డీఏ ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బానోతు హరినాయకు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో టీఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ మండలం సబ్ కమిటీ సమావేశం మండల అధ్యక్షులు జి.సంజీవ అధ్యక్షతన జరిగింది, ఈసమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోతు హరినాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు డీఏలు ఇస్తామని చెప్పి ఒక్క డీఏ ఇవ్వడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం మూడు డీఏలను అయినా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న సరెండర్ బిల్స్ మెడికల్ బిల్స్, రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్స్‌లను వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోటూరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మేకల కుమార్, కోశాధికారి ఎస్.నాగేశ్వరరావు, సభ్యులు రాంజీ, పి.ప్రసాద్, భరత్ కుమార్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

డీటీని కలిసిన గిరిజన సంఘ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం:



మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి బద్రునాయక్‌ను మంగళవారం మండల గిరిజన సంఘ నాయకులు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఇస్లావత్ మంగీలాల్ నాయక్, గుగులోత్ విక్రం నాయక్, గుగులోత్ సుమన్, గుగులోతు వాసు తదితరులు పాల్గొన్నారు.



సీఐ ఎస్సైలను కలిసిన తుడుందెబ్బ నాయకులు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు సీఐ కె.బాబురావు, ఎస్సై గిరిధర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా తుడుందెబ్బ నాయకులు మంగళవారం కలిశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించారు. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొని ఉన్న విద్యా, నిరుద్యోగిత పై చర్చించి ఆదివాసీ విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, జిల్లా కన్వీనర్ కొట్టెం ముఖర్జీ, మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్, పడిగ ప్రభాకర్ పాల్గొన్నారు.

108లో ప్రసవం..తల్లిబిడ్డ క్షేమం..

నవతెలంగాణ- దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లాలోని దంతా లపల్లి మండలం దొనకొండ గ్రామానికి చెందిన గర్భిణి 108లో ప్రసవించింది. గ్రామనికి చెందిన బోయిని సుస్మిత మంగళవారం ఉదయం 3:30 పురిట నొప్పులు ఎక్కువ కావడంతో 108కు సమాచారం అందించారు. దీంతో సకాలంలో స్పందించిన 108 సిబ్బంది మహిళను దంతాలపల్లి పీహెచ్‌సీ నుండి మహబూబాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని అపి డిల్వరీ చేశారు. కాగా మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారు. సరైనసమయంలో స్పందించి ట్రీట్‌మెంట్ అందించిన 108 ఈఎంటీ ఉదయ్ కుమార్, పైలెట్ రమేష్‌లను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

జమ్మి చెట్టుకు ఎంతో పేరుగాంచినది

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

జమ్మి చెట్టుకు ఎంతో గొప్ప పేరు ఉందని కాచికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టే దేవేందర్ రెడ్డి అన్నాడు. మండలంలోని కాచికల్ గ్రామ ఊరు వెంబడి ఉన్న దుర్గామాత గుడి ఆవరణలో జమ్మి చెట్టు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మి చెట్టుకు ఒక గొప్ప ప్రాధాన్యత ఉందని, నాటిన చెట్టును ప్రతి ఒక్కరూ బతికించుకోవాలన్నారు. గ్రామంలో దసరా ఉత్సవం వచ్చిందంటే జమ్మి కొమ్మకు పూజ చేసే ఆచారం ఉందని అది గ్రామంలో లేక ఎక్కడినుంచో దూరం నుంచి తీసుకురావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో ఈజమ్మి చెట్టును నాటడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆగ్రామ ప్రజలు గట్టు సుధాకర్ గుగులోతు సుధాకర్, మోహన్, నాలం వెంకన్న, పయ్యావుల ఎల్లయ్య, దర్గయ్య శ్రీను, గట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీఓకు వినతిపత్రం అందించిన కార్యదర్శులు

నవతెలంగాణ-ఖానాపురం

గ్రామస్థాయి విధుల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం ఎంపీఓ సునీల్‌రాజ్‌కు కార్యదర్శులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాటాడుతూ.. గ్రామస్థాయిలో నిధులు లేక అరకొరకగా వచ్చే జీతాన్ని గ్రామపంచాయతీ నిర్వహణకై కేటాయించి పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 18నెలల పాటు కేంద్ర, రాష్ట్ర నిధులు గ్రామపంచాయతీలోకి అందలేదని తెలిపారు. కార్యదర్శులపై పని భారం అధికంగా ఉందని పని భారాన్ని తగ్గించాలని కోరారు.కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బోడ బాలు, భూక్య సుధాకర్, తిప్పారపు సురేష్, మహమ్మద్ హుస్సేన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేండ్ల పని కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి పంచాయతీ కార్యదర్శులపై పని భారాన్ని తగ్గించాలని ఎంపీడీవోకి పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గొడిశాల వికాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిట్టు,ఉపాధ్యక్షురాలు గడ్డ ప్రమీల, కోశాధికారి కత్తెరపల్లి రాజు మరియు కమిటీ సభ్యులు రాజకుమార్, వీరన్న, శ్యామ్, అవినాష్, రంజిత్, మమత, ఉష, రవి, మహేష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామంలో బతుకమ్మ, దసరా, దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని గ్రామస్తుడు ఏంబాడీ మహేందర్ రాత్రి సమయంలో చింపేశారు. దీంతో మనుగొండ కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు కందికొండ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ మహేందర్ తెలిపారు.

అనుమతులు లేకుండా టపాసులు విక్రయించొద్దు

సీఐ మహేందర్

నవతెలంగాణ-గీసుగొండ

అనుమతులు లేకుండా టపాసులు నిలువ చేసి అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గీసుగొండ సీఐ మహేందర్ హెచ్చరించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను శుభప్రదంగా జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో ప్రత్యేక ఏర్పాటు చేసిన షెడ్‌లలో టపాసులు విక్రయాలు కొనసాగాలని ఆయన అన్నారు. పిల్లలని బాణాసంచా దుకాణాలలో ఉంచుకోరాదని సూచించారు.

విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి

పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుందని రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అనుముల నితీష్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందాలనే ఉద్దేశంతో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు బద్రీనాథ్, గోవర్ధన్, రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైనాల మధు, కడియాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడమే 'స్నేహ సంఘం' ధ్యేయం

మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

సేవ చేయడమే స్నేహ సంఘం ధ్యేయమని మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు స్నేహ బాలికల సంఘాల అవగాహన కార్యక్రమం కస్తూర్బా ప్రిన్సిపల్ మిట్టపెల్లి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ 21 ఏండ్లుగా అనేక కార్యక్రమాలను నిర్వహించి మహిళలకు పేదలకు, రైతులకు రకరకాల సేవలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం స్నేహ సంఘాల ద్వారా 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిశోర బాలికల కోసం పని చేయడానికి ప్రాజెక్ట్ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లవి, సుజాత, కవిత, రజినీ, రజిత, షహీనా, స్వప్న, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య సుజాత మంజుల శ్రీలత మాణిక్యం, పుప్పాల రజిత పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్‌హెచ్ఆర్ గ్రేటర్ వరంగల్ కమిటీ అధికార ప్రతినిధి గారె జయరాజ్ సోదరుడు గారె కమలాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 11రోజు కార్యక్రమం స్వగ్రామమైన రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి పర్వతగిరి మండల మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ మనోజ్ కుమార్,నాయకులు గోనే సంపత్,ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

పెరికవేడు గ్రామంలో కమలాకర్ కుటుంబ సభ్యులను పలువురు నాయకులు పరామర్శించి మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి బాబు, మాసాని యాకూబ్, చిన్నపాక శ్రీనివాస్, వల్లందాస్ వెంకన్న పాల్గొన్నారు.

మృతునికుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన మహమ్మద్ సుల్తానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ నమాస కర్ణాకర్, సీనియర్ నాయకులు పోలేపల్లి బిక్షపతి, శంకేశి రంజిత్, గాండ్ల రాజేందర్, కల్వచర్ల నరేందర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



డప్పు ప్లేయర్ యుగంధర్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని "ఓరుగల్లు జానపద స్వరాల జల్లు" గాన గంధర్వులు కీ:శే కునమాల శంకర్ (వరంగల్ శంకరన్న) దీకొండ సారంగపాణి యాదిలో కళాకారులకు ప్రముఖులకు అభినందన అవార్డుల సన్మాన పురస్కార కార్యక్రమం పద్మశ్రీ డాక్టర్ నేరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన జానపద ఉద్యమ, సామాజిక చైతన్య గీతాల గాయకుడు, రచయిత, డప్పు ప్లేయర్ గౌరారపు డప్పు యుగేందర్ ను ఎంపిక చేసి వారిని జానపద సినీ, గేయ రచయిత సామాజిక ఉద్యమ గేయాలందించిన కాసర్ల శ్యామ్, తెలంగాణ సామాజిక చైతన్య స్పృహ శక్తి వక్త క్రాంతి దళ్ వ్యవస్థాపకులు పథ్వీరాజు యాదవ్, సినీ గేయ గాయకులు నీరటి ప్రణయ్ కుమార్ తెలంగాణ ధూంధాం రూపకర్త అంతడుపుల నాగరాజు,జే బీ ఆర్ట్స్ సొసైటీ వరంగల్ వ్యవస్థాపకులు అధ్యక్షులు జడల శివ హరిత చేతుల మీదుగా యుగంధర్ కు శాలువాతో సన్మానించి మెమొంటో తో సత్కరించారు.



వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల ప్రెస్ క్లబ్ మండల కమిటీని మంగళవారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడు మచ్చ సమ్మయ్య (నమస్తే తెలంగాణ), గౌరవ సలహాదారులు శ్రీరాం రమేష్ (ఆంధ్రజ్యోతి), ఆత్మకూరు రాధాకష్ణ(సాక్షి), అధ్యక్షుడు ఎండీ అజీజుద్దీన్(సాక్షి టీవీ), ఉపాధ్యక్షులుగా మంచోజు సత్యనారాయణ (నవతెలంగాణ), తల్లపెల్లి రమేష్ ఏబీఎన్), జోగుల కుమారస్వామి(స్టూడియో ఎన్) ప్రధాన కార్యదర్శి: మోడెం రఘుమాధవ్ (టీ న్యూస్), వర్కింగ్ ప్రెసిడెంట్: బైరి శ్రీనివాస్(టీవీ 9), సహాయ కార్యదర్శి పెద్దబోయిన రాజేష్(10టీవీ), కోశాధికారి: జోగుల సంపత్ (హెచ్ఎంటీవీ), కార్యవర్గ సభ్యులు గాజి వడ్లకొండ రవీందర్(మహా న్యూస్), మేరుగు హరీశ్ (ఆంధ్రజ్యోతి), చెంచర్ల సతీష్ (వెలుగు), గబ్బెట జయకష్ణ (ఈనాడు), అల్వాల భిక్షపతి(సీవీఆర్ న్యూస్), దొమ్మటి భానుచందర్ (బిగ్ టీవీ), తాళ్లపెల్లి సురేష్ (వీ6), మన్నూరు రాజు (99టీవీ), దీకొండ శివకష్ణ (వార్త), పూజరి నరేష్ (స్వతంత్ర), మిట్టపెల్లి రవీందర్ (ఎస్ న్యూస్) ఎన్నికయ్యారు.



అందని ద్రాక్షలా ట్రైకార్, ఎస్సీ కార్పొరేషన్ ఋణాలు

దీనా స్థితిలో లబ్ధిదారుల ఎదురుచూపులు

ప్రభుత్వాల లక్ష్యాలను అడ్డుకుంటున్న అధికారులు

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీలో ఆదివాసి,దళిత ప్రజల నిరుద్యోగ కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటునందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ట్రైకార్, ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. అయితే ఆ రుణాలు లబ్ధిదారులకు అందని ద్రాక్షలా మారాయి. అర్హులైన లబ్ధిదారులు బ్యాంకుల వద్ద నుండి రుణం మంజూరుకు సంబంధించిన కాన్సంట్ పత్రాలు తీసుకోని ఏండ్ల తరబడి ఎదురు చూస్తున్నా ఎకౌంట్లో డబ్బులు జమ కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

వాజేడు మండలంలో 2020, 2021, 2023 వరకు ట్రైకార్ ఋణాల లబ్ధిదారులు సుమారు 120మంది వరకు వున్నారు. 2021 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులు 30మంది, బ్యాంకుల వద్ద ఒక్కొక్కరు 10,000 రూపాయలు చెల్లించి మరి బ్యాంకుల నుండి కాన్సంట్ పత్రాలు పొందినా, నేటి వరకు ఒక్కరికి కూడా ట్రైకార్, ఎస్సీ కార్పొరేషన్ ఋణ సదుపాయం అందలేదు. ఋణాలు రాకపోగా బ్యాంకులో అప్పు చేసి చెల్లించిన డబ్బులకు వడ్డీలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం చుట్టూ కాళ్ళ అరిగేలా ప్రదక్షిణలు చేసినా ప్రయోజనం లేకుండా పోతుంది. అన్ని



అర్హతలు వున్నా ఇంత వరకు తమకు ఎందుకు ఋణల డబ్బులు రాలేదనే ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. అధికారుల అలసత్వం కారణంగానే ఋణాల నిధులు విడుదల కాలేదని లబ్ధిదారులు బహిరంగ ఆరోపణలు చేస్తుండటం గమనార్హం. అన్ని అర్హతలు కలిగి ఉన్నా లబ్ధిదారులకు వివరాలను మండల అధికారులు సకాలంలో సమాచారం అందించలేదని, లబ్ధిదారుల వివరాలు సంబంధిత కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయాలకు, మండల పరిషత్ అధికారులు గడువు లోపల పంపకపోవడం వల్లే తమకు నేటి వరకు ఋణాలు ఖాతాలోకి జమ కాలేదని, ఇది ముమ్మాటికీ అధికారులు నిర్లక్ష్యం కారణమేనని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ట్రైకార్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్లు చొరవ తీసుకుని నిధులు విడుదల చేయాలని బాధిత లబ్ధిదారులు కోరుతున్నారు.

ఋణాల నిధులు వెంటనే విడుదల చేయాలి : పూసం నరేష్ కుమార్ (ట్రైకార్ రుణ బాధితుడు)

కాంగ్రెస్ ప్రభుత్వం, కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు చొరవ తీసుకొని లబ్ధిదారుల రుణాల నిధులు వెంటనే విడుదల చేయాలి. లేనియెడల లబ్ధిదారులు అందరి సమక్షంలో ఐటీడీఏను ముట్టడిస్తాం.



రుణం మంజూరైనా..డబ్బులు జమ కాలేదు : పూనెం సుధాకర్ (బాధితుడు)

రోడ్డు ప్రమాదంలో పూర్తిగా అంగవైకల్యం చెందాను. కుటుంబానికి భారంగా మారాను. ట్రైకార్ ఋణం కోసం దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయల ఋణం మంజూరు అయింది. ఋణ నిధులు బ్యాంకు ఖాతాలోకి నేటి వరకు జమ కాలేదు. ఋణం నిధులు విడుదల అయితే, ఏదైనా బిజినెస్ పెట్టుకొని నా కుటుంబం పోషించుకుంటా.



లబ్ధిదారుల వివరాలు రాష్ట్ర కార్యాలయానికి పంపించాం : ఎంపీడీఓ విజయ

అర్హులైన లబ్ధిదారుల వివరాలు సంబంధిత ట్రైకార్ రాష్ట్ర కార్యాలయానికి, బ్యాంకు అధికారులకు పంపించాం. మా కార్యాలయంలో ఎలాంటి పెండింగ్‌లు లేవు. ప్రభుత్వ ఆదేశాలు వస్తే రుణాలు మంజూరు చేసి లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం.

ఉపాధ్యాయులు రాజకీయ ఉచ్చులో పడొద్దు

పీఆర్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయులు రాజకీయ నాయకుల ఉచ్చులో పడి తమ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టుకోవద్దని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. మంగళ వారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ నాయ కత్వం ముసుగేసుకున్న కొందరు రాజకీయ నాయకులు తమ ఆర్థిక రాజకీయ అవసరాల కోసం ఉపాధ్యాయులను మభ్యపెడుతూ ఆకర్షణీయమైన హామీలతో బయలు దేరుతుంటారని, ప్రభుత్వాలు ఐదేళ్లకోసారి వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఉపాధ్యాయ వృత్తి దీర్ఘకాలికమైనదన్నారు. ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుంటాయి అందులో భాగంగా ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం పని చేస్తుంటాయని ఆయన తెలిపారు. పోరాటాల ద్వారానే ఉపాధ్యాయులు తమ హక్కులను సాధించుకుంటారని అందుకు నిర్మాణాత్మకంగా సైద్ధాంతికంగా మాత్రమే సంఘాలు పని చేయాలన్నారు. మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు.



మెరుగైన సేవలు అందించాలి

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ ప్రతినిధులుగా పనిచేసే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. మంగపేట నూతన తహశీల్దార్‌గా విధుల్లో చేరిన తోట రవీందర్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు జయరాంరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్యలు తహశీల్దార్ రవీందర్‌ను శాలువా, పూల బొకేతో సత్కరించారు. మారుమూల గ్రామాల ప్రజలకు రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి కర్రీ నాగేంద్రబాబు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టబోయిన నరసింహారావు, వర్కింగ్ కమిటీ మండల శాఖ అధ్యక్షుడు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల శాక అధ్యక్షుడు ముట్టినేని ఆదినారాయణ, బిక్షంపేట మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు శేషగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

జీపీ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య

నవతెలంగాణ- నెక్కొండ

రాష్ట్రంలో పంచాయతీ కార్మికులకు పిఆర్సి, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, కనీస సౌకర్యాలు కల్పించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి వెంకటయ్య హాజరై మాట్లాడారు. పాలకులు మారుతున్నా ఎన్నోఏండ్లుగా కనీస వేతనాలు లేక వెట్టిచాకిరి చేస్తూ బానిసలుగా మారిపోతున్న జిపి కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం తెచ్చిన తర్వాత సిబ్బందిని ఇబ్బందులకు చేస్తూ అధికారులు తీవ్ర ఒత్తిడి చేసి పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఏర్పడితే ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తానని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని హామీ ఇచ్చి నేటికి పది నెలలు కావస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు మూడు నుంచి తొమ్మిది నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని, ఆ వేతనాలు పండుగకు వేతనాలు వచ్చే పరిస్థితి లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఉద్యోగ కార్మికులు 51జీవో సవరణ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ నవంబర్ 6న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఒక్కరోజు రిలే దీక్షలు , నవంబర్ 12 న మంత్రి కార్యాలయం ముట్టడి, నవంబర్ 20 అనంతరం సమ్మెకు పోవటానికి సిద్ధమవుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, జంపాల కిరణ్, మేరుగు మదార్, గుజ్జునూరి రాజు, బస్కే శ్రీను, కనకం కష్ణ, బూరగాని ఆదిరెడ్డి పాల్గొన్నారు.



ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

భూగర్భ జల శాఖ ఉప సంచాలకులు సీహెచ్ శైలమల్లికాదేవి

నవతెలంగాణ-ములుగు

ప్రధాన వనరులు అయినా వర్షపు నీటిని వధా కాకుండా గోవర్ధుజలాలను భూమిలోకి ఇంకొక కోసం కృషి చేయాలని భూగర్భజల శాఖ ఉపసంచాలకులు శైల మల్లికాదేవి అన్నారు. మంగళవారం భూగర్భ జిల్లా శాఖ ములుగు ఆధ్వర్యంలో మంగళవారం ఫీస్ ఫర్ ఆల్ నేషన్స్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపూర్‌లోని ప్రభుత్వ మైనారిటీ మహిళ జూనియర్ కళాశాలలో భూగర్భ జలాల పెంపు నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి, పాఠశాల, పరిశ్రమలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొక్కలు నాటి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వందన, ములుగు జిల్లా ఆర్ఎల్సి రమేష్, వెంకటాపూర్ ఎస్సై సతీష్, ఫీస్ ఫర్ ఆల్ నేషన్స్ సీఈవో రాజు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన విద్యార్థులతోనే క్రీడలకు వన్నె

ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గిరిజన విద్యార్థుల్లో అత్యంత క్రీడా నైపుణ్యం ఉంటుందని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ(ఐటీడీఏ) పీఓ చిత్రామిశ్రా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొమురం భీం స్టేడియంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల గిరిజన విద్యార్థులకు జోనల్ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలను పీఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ప్రత్యేక మెనూ, యూనిఫాం, ల్యాప్‌ట్యాప్‌లు ఇతర సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వ్యాయామం ప్రతి రోజు చేయించాల్సిన బాధ్యత వ్యాయామా ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. కార్యక్రమంలో డీడీ పోచం, డీటీడీఓ సైదాన్, ఏటీడీఓలు దేశిరాం, క్షేతయ్య, ఏసీఎంఓ రవీందర్, ఏఓ పరశు రాములు, ఎస్ఓ రాజ్‌కుమార్, స్పోర్ట్స్ అధికారులు మోహన్‌నాయక్, శరత్, కొమ్మాలు, వజ్జనారాయణ, భాస్కర్, శ్యామలత, కిష్టు, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, హెడ్మాస్టర్స్ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, రేవతి పాల్గొన్నారు.



బీసీ ఉద్యమ బలోపేతానికి కృషి

నవతెలంగాణ-మంగపేట

బీసీల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తూ గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడిఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టడుగువర్గాల వారు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని,బీసీల సంక్షేమానికి, హక్కుల సాధనకు ప్రభుత్వాలు పని చేయాలని సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.అనంతరం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా మల్లూరు గ్రామానికి చెందిన ఉర్లగొండ మురళీగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నాయకులు కూనూరు అజయ్, జక్కం మధు పాల్గొన్నారు.



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై అవగాహన

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు కచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక, ఆర్థిక, సర్వే నిర్వహణలో జిల్లా స్థాయి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు పేదవారికి చేరేందుకు దోహదపడతాయన్నారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్‌ను నియమించడం జరిగిందని అన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 6వ తేదీ నుండి సర్వే మొదలవుతుందని, మండలాల వారిగా ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నమోదులో జిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గెస్ట్ ఉపాధ్యాయుల కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-ములుగు

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహింపబడుచున్న శ్రీవెంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల వరంగల్‌లో సెకండ్ గ్రేట్ టీచర్స్-3లను "గెస్ట్ ఉపాధ్యాయులుగా "కేవలం తాత్కాలిక ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాటుగా మాత్రమే ఈ విద్యా సంవత్సరంలో (2024-2025) నియమించుటకు " వాక్ ఇన్ ఇంటర్వ్యూలు" నిర్వహించుచున్నట్లు శ్రీ వెంకటేశ్వర బధిరుల వరంగల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ జె, లక్ష్మీ నరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనలు మేరకు విద్యార్హతలు ఇంటర్మీడియట్, డిఈడి (ఇయర్రింగ్ హ్యాండ్ క్యాప్డ్) కలిగి ఉండి వయసు నివాసం, కులం ప్రావీణ్యం ధ్రువీకరణ పత్రముల అసలు సర్టిఫికెట్స్ రెండు సెట్ల జిరాక్స్ కాపీలను అందజేయాలని సూచించారు.

ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారిగా సాంబయ్య

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారిగా సర్మెట సాంబయ్యను ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు తెలిపారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ తన నమ్మకంతో నియమించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి, డివిజన్, మండల కమిటీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు అందుబాటులో ఉంటూ సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, వరంగల్ జిల్లా మీడియా అధికార ప్రతినిధి సర్మెట యాదగిరి, డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు డివిజన్ ప్రధాన కార్యదర్శి నమిడ్ల సురేష్, సింగారపు సునీల్, నల్లబెల్లి అధ్యక్షులు భాస్కర్, తీగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 4న ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పర్వతగిరి

నవంబర్ 4న మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం మాదిగ, మాదిగ ఉప కులాల మండల స్థాయి సమావేశానికి వల్లందాస్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మిద్దపాక రవీందర్, జన్ను నరసయ్యలు మాట్లాడుతూ హసన్‌పర్తి మండల కేంద్రంలోని కె ఎల్ ఎన్ గార్డెన్‌లో జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం సదస్సును మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాదిగ జేఏసి నాయకులు మిద్దెపాక రవీందర్ జన్ను నరసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జన్ను రాములు, కంజర్ల మహేష్, జక్కి శ్రీకాంత్, మారెపెల్లి ఎల్లయ్య, మసాని యాకుబ్, గబ్బుట నరసయ్య, జంగిలి యాకూబ్, చిన్నపాక శ్రీనివాస్, జంగిలి భాస్కర్, బోట్ల మధు, తాటికాయల నరసయ్య, వల్లందాసు,వెంకటేశ్వర్లు, నరకుడు యాకయ్య, మంద కొమురయ్య, కందికట్ల సైలాబ్ బాబు, బొక్కల ప్రభాకర్, గడ్డం ఉదయ్, రాపాక శ్రీనివాస్, జీడీ గటయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

ఆచార్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మంగళవారం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మృతుడు గ్రామ ఆలయ పూజారి దెబ్బట వెంకటాచార్యులు కుటుంబ సభ్యులకు రూ.60వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. మాజీ సర్పంచులు మొతే రాజమౌళి మారం రాంరెడ్డి మాజీ ఉపసర్పంచ్ వేశాల సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మల్లయ్య, మారం రామచంద్రారెడ్డి, జెట్టి చంద్రయ్య వేషాల కృష్ణ, జెట్టి రాజేందరు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో చెన్నూరి.రాజయ్య, సారయ్య, తల్లి చెన్నూరి.రాజమ్మ (నరసింహ రాములు) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతిని కుటుంబానికి మంగళవారం బియ్యం పంపిణీ చేశారు. ఆర్ఎంపి పిఎంపి మండల ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల విద్యాసాగర్ బాధితుల కుటుంబానికి బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఉదారత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని (బట్టి కొట్టు) డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన చిన్న పూరి గుడిసెలో నివసిస్తున్న పరపట్ల మారక్క (55) ఆమెకు ఉండడానికి ఇల్లు లేదు. తినడానికి తిండి లేదు. అలాగే ఆమెను చూసుకోవడానికి ఎవరూ కూడా లేకపోవడంతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతిచెందింది. అక్కడ అందుబాటులో ఉన్న యువత కొందరు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి తెలిపారు. వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి టీం సభ్యులతో మంగళవారం మృతురాలి ఇంటికి వెళ్లి సొంత ఖర్చులతో అంత్యక్రియలు జరిపించి ఉదారత చాటుకున్నారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరతి పోచన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు

కాళేశ్వరంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు వచ్చే నెల రెండవ తేదీ నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు నెలరోజుల పాటు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఏ మారుతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ కమిషనర్ శైలజ రామయ్య ఆదేశాల మేరకు నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన లక్కీ డే రాములు సోమవారం మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, భూత్ అధ్యక్షులు లకిడే రాజు, బీజేవైఎం నాయకులు వాకిటి రాజు, నాయకులు ముడుపు విజేందర్రెడ్డి, పకిడే రాకేష్, వరి కోల కార్తీక్, రాంబాబు, రాజు తదితరులు ఉన్నారు.

అనుమతి లేకుండా టపాసులు అమ్మితే చర్యలు

సీఐ ఆర్ సంతోష్ కుమార్

నవతెలంగాణ - ఆత్మకూరు

పోలీసుల అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా మండలంలో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచిన, అక్రమంగా విక్రయాలు జరిపినా వారిపై చర్యలు తప్పవని ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదాలకు తావు లేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ టపాసులు విక్రయించాలని, చట్టం చూపిన నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ ద్వారా అనుమతులు పొందిన వారు దుకాణాలు ఏర్పాటు చేసుకొని టపాసులు విక్రయించాలని కోరారు. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు చోటు చేసుకున్న అక్రమంగా టపాసులు విక్రయిస్తున్న వెంటనే డయల్100 లేదా 112 గాని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. సమాచారం చేర వేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. మండలంలోని టపాసులు విక్రయదారులందరూ నిబంధనలన్నీ తప్పక పాటించాలని సీఐ తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన బొగ్గుల రామస్వామి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాట్రేవుల నవీన్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగ్గుల తిరుపతి, బొగ్గుల చంద్రయ్య, గుండాల రాజబాపు, అట్టెం రాజు, వేల్పుల పెద్ద సమ్మయ్య, చిన్న సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నవతెలంగాణ-భూపాలపల్లి



నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జయశంకర్-భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు బాధ్యతలు స్పష్టంగా తెలియచేయాలని తెలిపారు. ఒక్క ఇల్లు కూడా సర్వే కాకుండా ఇండ్ల జాబితా సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్స్ వంటి అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లిధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూలి జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ప్రత్యామ్నాయ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి ధాన్యం రాకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, ఆర్డీఓ మంగిలాల్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రాజకీయ నాయకులకు మావోయిస్టు పార్టీ హెచ్చరిక

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పేరుతో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దళిత బంధు ఇప్పిస్తామని ఆశలు చూపిన నేతలకు భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరిక జారీ చేశారు. దళిత బంధు మొదటి విడత రెండో విడత అని లక్షల రూపాయలు తీసుకొని ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న రాజకీయ బ్రోకర్స్ లారా ఖబర్దార్ ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకొని తిరిగి ప్రజల దగ్గర తీసుకున్న రూపాయలు ఇవ్వాలని జగన్ హెచ్చరించారు. మహముత్తారం మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి, మార్క రామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, మాజీ జెడ్పిటిసి భర్త లింగమల దుర్గయ్య, మాజీ ఎంపీపీ భర్త రత్నం సడవలి, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్ట య్య, కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్, మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని భర్త రాకేష్, భూపెల్లి రాజు, మహదేవపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవ పూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, పలిమెల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జువాజి తిరుపతి, మలహర్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, కొత్తపల్లి హరిబాబు ప్రజల దగ్గర తీసుకున్న డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలని ఇవ్వని ఎడల ప్రజల చేతిలో శిక్ష తప్పదని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ రాజకీయ పార్టీల నాయకులను తీవ్రంగా హెచ్చరించారు.

గ్రంథాలయ చైర్మన్‌గా అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా అవకాశం కల్పించాలని మండలంలోని నాచారం గ్రామానికి చెందిన బానోతు నాగేంద్ర బాబు రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్యాలయం హైదరాబాద్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లుగా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడం, సమాజానికి వనరులను అభివృద్ధి చేయడంపై అంకిత భావంతో పని చేస్తున్నట్లుగా తెలిపారు.తనకు చైర్మన్ అవకాశం కల్పిస్తే తమ మద్దతుతో విద్యాసంస్కృతిక విభాగాల్లో కీలకమైన పాత్ర, వనరుల ప్రాప్తిని పెంచడం, యువతను చదువులో ప్రోత్సహించడం, పాఠశాలల్లో విద్య కార్యక్రమాలు నిర్వహించడం చేయనున్నట్లుగా వివరించారు.

ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అన్ని గ్రామాల యువకులు, యువత,2021లోపు డిగ్రీ పాసైన అర్హులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ పరిధి కోసం ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఆధార్ కార్డు,డిగ్రీ మెమో,పాస్ ఫోటో తదితర ఆధారాలతో ఆన్లైన్ నమోదు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం చివరి గడువు నవంబర్ 6 వరకు ఉందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ ధుబ్బగూడెం కొమురంభీమ్ కాలనీలో. ముగుర్ల లలిత రాజయ్య కూతురు లావణ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. వారి కుటుంబానికి యూత్ ఆధ్వర్యంలో మంగ ళవారం ప్రగాఢ సానుభూతి తెలిపారు. లావణ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆర్థిక సాహాయాన్ని అందించారు

కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లుగా ఎస్ఐ వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో వాడే ఆయుధాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ మెషిన్, ఇతర సర్వీస్ ల గురించి అవగాహన కల్పించారు.

ఇన్‌చార్జి ఎంఈఓకు ఘన వీడ్కోలు

నవతెలంగాణ మహదేవపూర్



బొమ్మపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహదేవపూర్ మండలానికి ఇన్‌చార్జి మండల విద్యాధికారిగా సేవలు అందించిన దడిగెల శంకరయ్య ఉద్యోగ విరమణ పొందుతున్నాడు. సోమవారం డి శంకర య్యకు పదవీ విరమణ సన్మాన వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి దేవానాయక్, ఏఎంఓ రమేష్, ఏసీజీ మండల రవీందర్ రెడ్డి పురుషోత్తం, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి శంకరయ్య పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, స్నేహితులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాధికారి డి శంకరయ్యను సన్మానం చేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు, పాఠశాల సిబ్బంది శంకరయ్యకు జ్ఞాపిక, అందజేసి సత్కరించి సన్మాన పత్రం బహూకరించారు.

నవతెలంగాణ
జనగామ
బుధవారం అక్టోబర్ 30, 2024 www.navatelangana.com

ప్రజాపాలన పాటల పుస్తకంలో శంకర్ పాటకు చోటు

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ప్రజా పాలన 80 పాటలతో రూపొందించిన పాటల పుస్తకంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రముఖ కవులు యశ్‌పాల్, దయ నర్సింగ్, గిద్దెరాం నరసయ్య. పిన్నింటి రత్నంతోపాటు లింగాల గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కవి, గాయకులు, రచయిత జనగామ శంకర్ రచించిన. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ భావన అనే పాట రావడం జరిగింది. ఈఅవకాశం కల్పింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు 6 గ్యారంటీలు ప్రజల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన చొప్పరి సత్తయ్య గతంలో ప్రమాదంతో ఆస్పత్రిలో చికిత్స తీసుకోగా ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్‌ఫండ్ రూపంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం తనయుడు నాగపూరి కిరణ్‌గౌడ్ లబ్దిదారుడు చొప్పరి సత్తయ్య ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈసందర్భంగా. సత్తయ్య కుటుంబ సభ్యులు కిరణ్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్

షరతులు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలి

తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-బయ్యారం:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రైతులు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మ గాని సత్యం, అఖిల భారత రైతు సంఘం నాయకులు గుర్రం పూర్ణ, సీపీఐఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు జక్కుల యాకయ్య, పూజల లచ్చయ్య, జల్లి వెంకన్న, ఎస్కే జానీ, టి.సురేష్, నారాయణ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎఐసీటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు నియామకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



ఎంసీపీఐ అనుబంధ సంఘం అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసీటీయూ) రాష్ట్ర కమిటీలో కేసముద్రానికి సముచిత స్థానం దక్కింది. కరీంనగర్‌లో ఈనెల 28, 29 ల్లో నిర్వహించిన ఎఐసీటీయూ రాష్ట్ర ప్రథమ సభల్లో కేసముద్రానికి చెందిన మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించారు. ఈమేరకు ఎఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, కార్యదర్శి చంద్రశేఖర్‌ల ఆదేశాలు జారీ చేసినట్లు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్‌లు కేసముద్రంలో మంగళవారం తెలిపారు. కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే బాధ్యతను రాష్ట్ర నాయకత్వం తమకు అప్పగించిందని తెలిపారు. తమకు రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు ఎఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయుర్వేద వైద్యానికి ఆదరణ

సీనియర్ వైద్యాధికారి కిరణ్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



సాంప్రదాయ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యానికి ఆదరణ లభిస్తుందని స్థానిక ఆయుర్వేద సీనియర్ వైద్యుడు డాక్టర్ పి.కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆయుర్వేద ఆస్పత్రిలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ఆయుర్వేద దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, ఫార్మసిస్టులు రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తీగల వేణి గ్రామంలోని జడ్పీపీఎస్ పాఠశాల విద్యార్థులకు 41 సైకిళ్లఉ మేడ్ వెస్ట్ లిమిటెడ్ గ్రానైట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మెడ్ వేస్ట్ జీఎం మూల వినయేందర్‌రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ జి.మల్లయ్యలు, హెచ్ఆర్ రామకృష్ణలు అందజేశారు. గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యార్థంగా సైకిలను మెడ్ వెస్ట్ కంపెనీ నుండి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరూక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

ఉచిత నేత్ర వైద్య శిబిరం


నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలం లోని చెర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహేష్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం తనూజ మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్ల విని యోగంతో కంటి సమస్యతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కంటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న 10 మంది విద్యార్థులకు ఉచితంగా అద్దాలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో నైత్రవైద్య సహాయకులు పులుగుజ్జ మహేష్, రామచంద్రు, పూర్ణచందర్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ట్విట్టర్ మెసేజ్‌తో స్పందించిన ఆర్టీసీ అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేక పోవడంతో మహి ళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్‌కు ట్విట్టర్‌లో బచ్చన్నపేట మండల యువకుడు వడ్డేపల్లి యాకంరెడ్డి ట్వీట్ (మెసేజ్) చేయడంతో అధికారులు స్పందించారు. బస్టాండ్ ఆవరణలో మరమ్మత్తులు పనులు చేపట్టారు. ఈసందర్భంగా యువకుడు వడ్డేపల్లి యాకం రెడ్డి మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ట్విట్టర్‌లో ట్వీట్ చేయడంతో స్పందించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి పనులు త్వరగా పూర్తిచేసి మహిళలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. అదేవిధంగా బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం మంచి నీళ్లతో కూడిన ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ సజావుగా సాగాలి



కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. జనగాం మండలం శామీర్‌పేట్, వడ్లకొండలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, ధాన్యం కొనుగోళ్లకు కావలిసిన పరికరాలను, గోనె సంచులను అధికారులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కేంద్రాలకు ధాన్యం తెచ్చే ప్రతీ రైతుకి టోకెన్‌లను జారీ చేయాలని టోకెన్ల ప్రకారమే కొనుగోలు జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకి తరలించాలన్నారు.ప్రతి కేంద్రంలో రైతులకు కావలిసిన తాగునీరు, నీడ లాంటి కనీస మౌళిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు.కొనుగోలుకు సంబంధించిన రికార్డులను, ఆన్‌లైన్‌లో చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

గాలికుంటు నివారణకు చర్యలు

రైతులకు అవగాహన కల్పించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్

నవతెలంగాణ-జనగామ

పశువుల గాలికుంటు నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం జనగామ మండలంలోని శామీర్‌పేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నివారించేందుకు పశువైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. శామీర్‌పేట గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ లేక పాడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈవిషయాన్ని పశు వైద్యాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందన్నారు. ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత మేలు చేసేలా పలు అభివృద్ధి



సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర విబిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ సుధారాణి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రచార సంచాలకులు డాక్టర్ వై.నర్సయ్య, మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, గోపాల మిత్ర హరి, గ్రామ పాడి రైతులు బనుక భిక్షపతి, చాపల నర్సింహులు, సోమనబోయిన వనరాజు, దండు ఉపేందర్, మంద్ర కుమార్ కొలిపాక రాజు, తొగరు పృథ్వీరాజ్, కాల్వ నాగరాజు, పత్తి ప్రకాష్, తెల్జీరు శశిధర్, మేకల నటరాజ్, జిల్లెలరాజశేఖర్, మేడుదుల రాజు గ్రామ ప్రజలు, యువ రైతులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



ఖాళీసీసాల్లో పెట్రోల్ డీజిల్ పోస్తే చర్యలు తప్పవు

అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయించరాదు

పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పెట్రోలు బంకుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, బంకుల నిర్వహణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల పెట్రోల్ బంకు యజమానులతో పోలీస్ స్టేషన్‌లో సీఐమహేందర్‌రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకు యజమానులు వాహనాలలోనే పెట్రోల్, డీజిల్ నింపాలని ఆదేశించారు. ఖాళీ సీసాలలో పెట్రోలు, డీజిల్ పోస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖాళీ సీసాలలో పెట్రోలు పోయడం వల్ల ప్రమాదాలు తలెత్తుతున్నాయని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి పెట్రోలు బంకులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ కెమెరాల పుటేజి ఆధారంగా కఠిన చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకొని వ్యాపారస్తులు బాణ సంచాను అనుమతి లేకుండా విక్రయించరాదని సూచించారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల అనుమతులు తీసుకున్న తర్వాతనే బాణాసంచా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జనసంచారంలో బాణాసంచా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తే సహించేది లేదన్నారు. అనుమతులు లేకుండా బాణాసంచాను విక్రయించిన, డంపు చేసినాచట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా విక్రయించే వ్యాపారస్తుల వివరాలను పోలీస్‌లకు అందజేయాలని సూచించారు. పాలకుర్తి ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని బాణాసంచా వ్యాపారస్తులు అనుమతులను తీసుకొని గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు దూలం పవన్‌కుమార్, ఎం.లింగారెడ్డి, సృజన్‌కుమార్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ సహజం

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఉద్యోగస్తులకు ఉద్యోగ విరమణ సహజమని సూపర్‌వైజర్ తాటికొండ అనిత అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ ఆయా సముద్రాల యాదమ్మ, మండలంలోని తిమ్మాపురం గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ ఆయా ఉపేంద్ర ఉద్యోగ విరమణలో ఇరువురి సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యాదమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఇన్ని సంవత్సరాలు పిల్లలతో ఎంతో ఓపికతో పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అమత, రాజకళ, సోమలక్ష్మి, ఉమా, నాగమణి, రాజేశ్వరి, జగదీశ్వరి, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పెదబాయి తండా గ్రామ పంచాయతీ మాజీ ఎంపీటీసీ వాంకుడోత్ రామకోటి తల్లి వాంకుడు నేజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అధ్వర్యంలో ఆకుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, పెదబయతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ భిక్షపతితి, లక్ష్మక్కపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జంపాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుభాష్ చందర్‌రెడ్డి సేవలు మర్చిపోలేనివి.

నవతెలంగాణ-లింగాలఘనపురం



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత రైతు కిషన్ సెల్ కన్వీనర్ లింగాల సుభాష్ చందర్ రెడ్డి సేవలు మరిచిపో లేనివని ఆయన స్ఫూర్తితో పార్టీని మరింత బలపేతం చేస్తామని మాజీ జెడ్పీటీసీలు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, గుడి వంశీధర్‌రెడ్డిలు అన్నారు. మంగ ళవారం లింగాల సుభాష్ చందర్‌రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ పగుడిపాటి సుగుణాకర్‌రాజు, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, నేత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రామ్మూర్తి, గొట్టం భాస్కర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, దిలీప్‌రెడ్డి, విజయ్‌కుమార్, క్రాంతి కుమార్ మినుముల యాదవరెడ్డి, లింగాజీ, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రమేష్ పటేల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీజేపీ నాయకులు రాజమౌళి గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని బిజెపి జిల్లా నాయకులు నాగపురి రాజమౌళిగౌడ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపత్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వర్, తొర్రురు అర్బన్ అధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా ఓబీసీ కార్యదర్శి రాజేంద్రచారీ, సీనియర్ నాయకులు మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్ రామారావు, ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లకవాతు రవి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిండ్ల వెంకన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సెప్టెంబర్ -2024 నెలలో జనగామ డిపోలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులను ప్రగతి చక్ర అవార్డులకు ఎంపిక చేసారని జనగామ డిపో మేనేజర్ ఎస్.స్వాతి మంగళవారం తెలిపారు. మంచి ఈ పీకే సాధించిన ముగ్గురు టీం డ్రైవర్లకు, ఏడుగురు కండక్టర్లకు ఇందన పొదుపు చేసిన 10 మంది డ్రైవర్లకు, ఒక హైర్ బస్ డ్రైవర్‌కి, మెయింటెనెన్స్ విభాగం నందు ఇద్దరికి మొత్తం 23 మందికి పుష్పగుచ్చం ఇచ్చి ఆమె ప్రశంశా పత్రాలు అందజేశారు. ఉత్తమ ఉద్యోగులను ప్రశంశిస్తూ ఇదే స్ఫూర్తి మునుముందు కొనసాగించి ప్రయాణీకుల మన్ననలు పొందుతూ డిపోకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), అజయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్), రవీందర్, సూపరింటెండెంట్(మెకానికల్) వై.యాదమణిరావు, ఆఫీస్ సూపరింటెండెంట్, జి. యాకయ్య, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్, అవార్డు గ్రహీతలు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎమ్మార్వోగా ప్రకాష్‌రావు బాధ్యతలు స్వీకరణ..

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల ఎమ్మార్వోగా ఎస్‌టి ప్రకాష్‌రావు మంగవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో డీఏవోగా పనిచేసిన ఆయన అక్కడి నుంచి బచ్చన్నపేట ఎమ్మార్వోగా బదిలీ పై వచ్చారు. ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేసిన మైపాల్ రెడ్డి దేవరప్పుల మండల ఎమ్మార్వో గా బదిలీపై వెళ్లారు.

అధికసాంద్రత పత్తి సాగుతో లాభాలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తే దిగుబడి పెరిగి లాభసాటిగా ఉంటుందని కేంద్రీయ ప్రత్తి పరిశోధన కేంద్రం, కోయంబత్తూర్, సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శంకర్ గణేష్, ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్ కుమార్, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ అశ్వినిలు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్వర్యంలో మండల పరిధిలోని మీదికొండలో మంగళవారం అధిక సాంద్రత విధానంలో సాగు చేసిన పత్తి సాగులో క్షేత్ర పరిశీలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తిపంటలో అధిక సాంద్రతపద్ధతి సాగుతో అధికశాతం మేర దిగుబడి పెరుగుతుందన్నారు. పత్తి సాగులో మెళకువలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. సాగుచేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.5వేలు రైతుల ఖాతాలో జమ చేస్తుందన్నారు. అధికసాంద్రత పద్ధతిలో ఎకరాకు 12-14క్వింటాళ్ల దిగుబడి పత్తి వస్తుందన్నఆరు. పంటమార్పిడితో కూడా రైతులకు మేలు చేస్తుందనిన్నారు. ఈకార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ప్రయివేట్ విత్తన సంస్థల ప్రతినిధులు రాణారెడ్డి, మురళీమోహన్, సంపత్, అభ్యుదయ రైతులు వెంకట్‌రెడ్డి, లోడంగి శ్రీనివాస్, కిరణ్, రమేష్, థామస్, పసుల రమేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. మరొకరికి గాయాలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని జాతీయ రహదారిపై రాఘవాపూర్ గ్రామం సమీపంలో మంగళవారం వ్యవసాయ పనుల కోసం అదే గ్రామానికి చెందిన కాసాని ఉప్పలయ్య(57), గాదేపాక యాదగిరి ఇద్దరూ నడుచుకుంటూ వెళ్తుండగా, వరంగల్ నుంచి జనగాం వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. కాసాని ఉప్పలయ్య అక్కడికక్కడే మరణించగా, గాదేపాక యాదగిరికి తీవ్రగాయాలు కాగా, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు ప్రకటించడం జరిగిందని స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 31 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య, మార్కెట్టు కార్యదర్శి జన్ను భాస్కర్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31న దీపావళి, నవంబర్ 1న అమావాస్య, నవంబర్ 2, 3 తేదీల్లో వారాంతపు సెలవుల కారణంగా వరుసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. తిరిగి నవంబర్ 4వ తేదీ నుంచి మార్కెట్‌లో క్రయవిక్రయాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు రైతులు ఈవిషయాన్ని గమనించాలన్నారు.

టపాసు దుకాణం ఏర్పాటు పరిశీలన

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న టపాసుల దుకాణాలను మంగళవారం సీఐ జి.వేణు పరిశీలించారు. ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. ఒక దుకాణానికి, మరో దుకాణానికి ఎంత దూరం ఉందనేది తనిఖీ చేశారు. నిర్వాహకులు ప్రభుత్వ సూచనలు, నియమ నిబంధనలను పాటించాలన్నారు.

భాస్కర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోరంతల భాస్కర్ మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని గ్రామ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. మంగళవారం భాస్కర్ పార్థీవ దేహానికి మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి లతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అనుముల రమేష్, కొనుకటి ఎల్లయ్య, సింగిరెడ్డి స్వామి, ముస్కు చంద్రబాబు, గాదరి కుమార్, అనుముల రమేష్, ముస్కు కేశవరావు, తోడుసు రాములు, అనుముల యాకన్న, ప్రభాకర్, గాదరి ఐలయ్య, యాక చారి, శ్రీధర్, యూత్ గ్రామ అధ్యక్షుడు ముస్కు రాము, కోతి హరీష్‌లు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన కొమ్మూరి

నవతెలంగాణ- జనగామకలెక్టరేట్

అగ్ని ప్రమాదానికి గురైన శ్రీలక్ష్మి, విజయ, ఎస్ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ బాధితులను డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మంగళవారం పరామర్శించి బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.